SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# శ్రీ సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 329. | పేజీలు : 08, వెల రూ. 2 రూ/ | ఆదివారం 01-02-2026

### పొగాకు రైతుల సమస్యలను

## కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం

**పొగాకు రైతులకు మాజీ సీఎం వైఎస్ జగన్ భరోసా**

వైఎస్ జగన్‌కు వినతి పత్రం అందిస్తున్న పొగాకు రైతులు

పొగాకు రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు.

తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్‌ను ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం జంగారెడ్డిగూడెం మండలానికి చెందిన పొగాకు రైతులు కలిశారు.



పొగాకు రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వైఎస్సార్‌సీపీ అధినేత, మిగతా 2లో

### వృద్ధి మంత్రం.. పొదుపు సూత్రం..




కేంద్ర బడ్జెట్ 2026-27ను ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్

రక్షణ, మౌలిక సదుపాయాలు, మూలధన వ్యయంపై దృష్టి సారించే అవకాశం

వృద్ధికి ఊతమిస్తూనే ఆర్థిక క్రమశిక్షణ పాటించడంపై ప్రభుత్వం దృష్టి

ప్రధాని మోదీ ప్రభుత్వంలో ఇది 15వ బడ్జెట్.. నిర్మలా సీతారామన్‌కు 9వది

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న పార్లమెంటులో మిగతా 2లో

### 2022లోనే కల్తీపై సీఎఫ్‌టీఆర్ఐ

## నివేదిక ఇచ్చినా తొక్కిపెట్టారు

**దోషులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు**

కల్తీ నెయ్యి వ్యవహారంలో వైసీపీ గుట్టురట్టు... ఇవిగో ఆధారాలు


టీటీడీ నెయ్యి కల్తీకి వైసీపీ ప్రభుత్వమే కారణమన్న పయ్యావుల

నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ఎన్డీడీబీ రిపోర్ట్ నిర్ధారించిందని వెల్లడి



తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలపై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సంచలన విషయాలు వెల్లడించారు. ఈ కల్తీ వ్యవహారానికి పునాది వేసింది మిగతా 2లో

### ఏపీపై ప్రత్యేక దృష్టి సారించాలి



- పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్ 2026-27పై ఏపీ రాష్ట్ర గంపెడాశలు పెట్టుకుంది.
- ఈ క్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి కేంద్ర బడ్జెట్ అంశంపై సోషల్ మీడియా వేదికగా స్పందించారు.

పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్ 2026-27పై ఏపీ రాష్ట్ర గంపెడాశలు పెట్టుకుంది. ఈ క్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి కేంద్ర బడ్జెట్ అంశంపై సోషల్ మీడియా వేదికగా స్పందించారు.ఏపీ ప్రయోజనాలను కాపాడే పలు కీలక డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచారు. రేపు ప్రవేశపెట్టనున్న బడ్జెట్ లో ఏపీపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మిగతా 2లో

### పొగడ్తలు కాదు..

## పని కావాలి

**నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ సిఫార్సులు రావు**

**పనిలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

గత ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖను పూర్తిగా నాశనం చేసింది

వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలి

"నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ ఒత్తిడులు గానీ, సిఫార్సులు గానీ ఉండవు. కష్టపడి పనిచేసే అధికారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు... ప్రతి అధికారి నిబంధనలకు లోబడి మాత్రమే పని చేయాలి" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు.

పనిలో అలసత్వాన్ని, నిర్లక్ష్యాన్ని ఏ మాత్రం సహించేది లేదని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైనా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన గట్టిగా హెచ్చరించారు.

గత ప్రభుత్వంలో పనిచేసిన కొంతమంది అధికారులు ఇంకా పాత నాయకులతో సంబంధాలు కొనసాగిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వ పాలసీల అమలులో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు.

"నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ ఒత్తిడులు గానీ, సిఫార్సులు గానీ ఉండవు. కష్టపడి పనిచేసే అధికారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు... ప్రతి అధికారి నిబంధనలకు మిగతా 2లో



### అంబటి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి



- అవి బాధ్యతారహిత, అనుచిత వ్యాఖ్యలని ఫైర్
- విమర్శలు హద్దులు దాటొద్దని ప్రజాప్రతినిధులకు హితవు

ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంబటి వ్యాఖ్యలు మిగతా 2లో

### కుప్పకూలిన గని.. 200 మంది దుర్మరణం


మధ్య ఆఫ్రికా దేశం కాంగోలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది.



మధ్య ఆఫ్రికా దేశం కాంగోలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. తూర్పు ప్రాంతంలోని ప్రఖ్యాత రుబాయా కొల్టాన్ గని కుప్పకూలింది. మిగతా 2లో

### కెనడా విమానాలపై 50% టారిఫ్‌లు

కెనడాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి టారిఫ్‌ల బాంబు పేల్చారు.




వాషింగ్టన్: కెనడాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి టారిఫ్‌ల బాంబు పేల్చారు. అమెరికాలో విక్రయించే కెనడా విమానాలపై ఏకంగా 50 శాతం సుంకాలు మిగతా 2లో

### బహుళధ్రువ ప్రపంచం కోసం పాటుపడదాం

బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌కు పిలుపునిచ్చిన జిన్‌పింగ్

వైషమ్యాలను మరచి స్నేహగీతం ఆలపించేందుకు చైనాకు విచ్చేసిన బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌కు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సాదర స్వాగతం పలికారు.



బీజింగ్/లండన్: వైషమ్యాలను మరచి స్నేహగీతం ఆలపించేందుకు చైనాకు విచ్చేసిన బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌కు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సాదర స్వాగతం పలికారు. బహుళ ధ్రువ ప్రపంచం కోసం మిగతా 2లో

హిందువుల ప్రాణాలు తీసేందుకే లడ్డూల్లో విష రసాయనాలు..

### వైసీపీ మహాపాపం చేసింది



- హిందువుల ప్రాణాలతో చెలగాటమాడేందుకే ఈ కుట్ర అని సంచలన ఆరోపణ
- వైసీపీ హయాంలో 20 కోట్ల లడ్డూలు కల్తీ నెయ్యితో తయారయ్యాయని వెల్లడి
- రూ.250 కోట్ల అవినీతి జరిగిందని, నెయ్యిలో జంతు కొవ్వు కూడా ఉందని వ్యాఖ్య
- జగన్, వైసీపీ నేతలు హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో ప్రాణాంతక రసాయనాలు కలిపారని, హిందువుల ప్రాణాలతో చెలగాటమాడేందుకు గత వైసీపీ ప్రభుత్వం పథకం ప్రకారమే ఈ కుట్రకు పాల్పడిందని టీటీడీ చైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు (బీఆర్ నాయుడు) సంచలన ఆరోపణలు చేశారు. మిగతా 2లో

గుంటూరు జీజీహెచ్‌లో మాతాశిశు కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు

ఆర్థిక అసమానతలు తగ్గించేందుకే పీ4 కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు వెల్లడి

రాష్ట్రవ్యాప్తంగా ప్రజల ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ కోసం 'సంజీవని' ప్రాజెక్టుకు శ్రీకారం

ఎంత ఎత్తుకు ఎదిగినా పుట్టిన గడ్డను మర్చిపోకుండా ప్రవాసాంధ్రులు అందిస్తున్న సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లో పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన 'కానూరి-జింఖానా' మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు.

ఈ కేంద్రం నిర్మాణం కోసం గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులు ఏకంగా రూ.100 కోట్లు విరాళంగా సమకూర్చగా, ప్రభుత్వం పరికరాలు, ఫర్నిచర్ కోసం మరో రూ.27 కోట్లు వెచ్చించింది.

'సంపాదించిన దానిలో కొంత సమాజ సేవకు కేటాయించినప్పుడు కలిగే సంతృప్తి మాటల్లో చెప్పలేనిది.

సమాజంలో ఇంకా మంచితనం మిగిలే ఉందని ప్రవాసాంధ్రులు నిరూపించారు.

సాధారణంగా దశాబ్దాల క్రితం విదేశాలకు వెళ్లి స్థిరపడిన వారు జన్మభూమిని మరచిపోతారు. కానీ మీరు చదువుకున్న కళాశాలను గుర్తుపెట్టుకుని 1981లోనే జింఖానా సంస్థను ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున సాయం చేయడం అభినందనీయం.

రాష్ట్రంలో ఆర్థిక అసమానతలను తగ్గించే లక్ష్యంతోనే తాను 'పీ4' (ప్రజా భాగస్వామ్యంతో పేదరికంపై గెలుపు) కార్యక్రమాన్ని తీసుకొచ్చానని ముఖ్యమంత్రి వివరించారు.

### వాళ్లు చేసిన తప్పులే

## వెంటాడుతుంటాయి


**పెన్షన్ల ద్వారా సంక్షేమం అందిస్తున్నాం..**

**అమరావతిపై దార్శనికత.. అభివృద్ధిపై ధీమా**

**ఆరోగ్య సేవల్లో 'సంజీవని' విప్లవం**

**దాతృత్వానికి నిలువుటద్దం**

**పదేళ్లలో అమరావతి, గుంటూరు, విజయవాడ కలిసిపోతాయి: సీఎం చంద్రబాబు**



ఎంత ఎత్తుకు ఎదిగినా పుట్టిన గడ్డను మర్చిపోకుండా ప్రవాసాంధ్రులు అందిస్తున్న సేవలు ఎంతో స్ఫూర్తిదా యకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లో పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన 'కానూరి-జింఖానా' మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ కేంద్రం నిర్మాణం కోసం గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులు మిగతా 2లో

### నేను చంద్రబాబును తిట్టలేదు.. అంబటి రాంబాబు వివరణ



- సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి.
- నేను చంద్రబాబును తిట్టలేదు. నన్ను తిట్టారనే నేను తిరిగి తిట్టాను
- ఈ వ్యవహారంలో అరెస్ట్ చేసినా నాకేం ఇబ్బంది లేదు.

సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి.తాజాగా ఈ వ్యవహారంపై అంబటి రాంబాబు వివరణ ఇచ్చారు. శనివారం మధ్యాహ్నం రాంబాబు మీడియాతో మాట్లాడుతూ.. 'నేను చంద్రబాబును తిట్టలేదు. నన్ను తిట్టారనే నేను తిరిగి తిట్టాను.ఈ వ్యవహారంలో అరెస్ట్ చేసినా నాకేం ఇబ్బంది లేదు. ఎవరికీ భయపడే వ్యక్తిని కాదు. మిగతా 2లో

## మస్తాన్ వలి మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతాపం



**పర్చూరు, జనవరి:31,(సీమకిరణం న్యూస్)** తెలుగుదేశం పార్టీ పర్చూరు నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ రసూల్ తండ్రి షేక్ మస్తాన్ వలి మృతి పట్ల పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు. ఆయన మృతి చాలా బాధాకరమని పేర్కొన్నారు. మస్తాన్ వలి మృతి కుటుంబ సభ్యులకు, తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. గ్రామ అభివృద్ధిని కాంక్షించే మంచి వ్యక్తి అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## బిజెపి రాష్ట్ర కార్యదర్శి అంకాల్ రెడ్డికి ఘనస్వాగతం పలికిన డోన్ బిజెపి నాయకులు



**డోన్ టౌన్, జనవరి 31,(సీమ కిరణం న్యూస్):** పట్టణానికిరాష్ట్ర కార్యదర్శి అంకాల్ రెడ్డి రావడంతో ఆయనకు డోన్ భారతీయ జనతా పార్టీ నాయకులు మ్యాక్స్ ఫోర్ హోటల్ దగ్గర ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూరాష్ట్ర కార్యదర్శి అంకాలు రెడ్డి డోన్ నియోజకవర్గం లో పార్టీ బలోపేతం కావాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు రాజపుత్ కమలేష్, ఏసీ మోర్చా నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఇర్ఫాన్, ఏసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, ఓబిసి నాయకుడు ఉమాజీరావు, రాష్ట్ర నాయకుడు హేమ సుందర్ రెడ్డి, ముదిరాజు లక్ష్మీనారాయణ, నంద్యాల జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ ఆరబోలు వీరేష్, విశ్వకర్మ ఇంప్లిమెంటేషన్ నెంబర్ ఆర్మీ రామయ్య మరియు బిజెపి నాయకులు కలవడం జరిగినది.

## సింగల్ విండో చైర్మన్ గా చనుగొండ్ల శ్రీరాములు ఎన్నిక





**డోన్ టౌన్, జనవరి 31,(సీమ కిరణం న్యూస్):** డోన్ సింగిల్ విండో చైర్మన్గా నూతనంగా నియమితులైన శ్రీ చనుగొండ్ల శ్రీరాములు , ఈ రోజుశనివారం మర్యాద పూర్వకంగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మరియు డోన్ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి శ్రీ కోట్ల సుజాతమ్మ ని వారి నివాసంలో కలిసి తనపై నమ్మకం ఉంచి ఈబాధ్యతలను అప్పగించడంలో సహకరించి నందుకు కోట్ల కుటుంబానికి శ్రీరాములు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## హెల్మెట్ ప్రాణ రక్షణ కవచం

సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ రామాంజనేయులు

హెల్మెట్ ధరించి వాహనం నడిపిన అడిషనల్ ఎస్పీ






**బావట్ల,జనవరి:31,(సీమకిరణం న్యూస్) :** ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలని బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ జి రామాంజనేయులు అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు హెల్మెట్లతో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ గా ద్విచక్ర వాహనాలు నడిపేవారు దుర్మరణం పాలవుతున్నారని, హెల్మెట్ ప్రాణాపాయం నుండి కాపాడుతుందని తెలిపారు. రహదారి భద్రతా నియమాలు పాటిస్తే ఖచ్చితంగా ప్రమాదాలను తగ్గించవచ్చునని అన్నారు. యువత ఎక్కువగా ప్రమాదాల బారిన పడుతున్నారని రహదారి భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. కుటుంబ యజమాని రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడుతుందని, అప్రమత్తత తో డ్రైవింగ్ చెయ్యాలని అన్నారు . అడిల్ ఎస్పి రామాంజనేయులు హెల్మెట్ ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి టి కె పరంధామ రెడ్డి, ఆర్టీసి ఆర్ ఎం సి హెచ్ విమల , మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ డిబివి రంగా రావు, ఎన్ ప్రసన్న కుమారి, బి రామ కృష్ణా రెడ్డి మరియు యువకులు, పోలీస్ సిబ్బంది, రవాణా శాఖ సిబ్బంది, మోటార్ సైక్లిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

## 31వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోట్ల









**డోన్ టౌన్, జనవరి 31,(సీమ కిరణం న్యూస్):** శనివారంఈరోజు డోన్ పట్టణంలోని 31వ వార్డు ఇందిర నగర్ నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేసి, ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం వల్ల వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు ఆర్థికంగా కొంత ఊరట పొందుతున్నారని తెలిపారు.ప్రతి పింఛన్ మీ భరోసా,ప్రతి రూపాయి మీ అండ,అని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరవేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, ప్రజల సమస్యలు తీర్చడంలోఎప్పుడూముందుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, పాల్గొని కార్యక్రమానికి విజయవంతం చేశారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

శ్రీనిధి ద్వారా మహిళలకు రూ.78 లక్షల చెక్కుల పంపిణీ

కొడవలివారిపాలెం--స్వర్ణపాలెం--కేశవరపాడులో

ఎమ్మెల్యే ఏలూరి పర్యటన



**పర్చూరు, (కారంచేడు,) జనవరి:31,(సీమకిరణం న్యూస్):** మహిళల ఆర్థిక స్వావలంబనే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. కారంచేడు మండలంలోని కొడవలివారిపాలెం, స్వర్ణపాలెం, కేశవరపాడు గ్రామాలకు చెందిన మహిళలకు శ్రీనిధి పథకం ద్వారా మంజూరైన రూ.78 లక్షల విలువైన రుణ చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందన్నారు. చిన్న వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాలు, కుటుంబ ఆర్థిక బలోపేతానికి శ్రీనిధి పథకం ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. గ్రామీణ మహిళల కష్టాన్ని గుర్తించి వారికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. గత వైసీపీ పాలనలో మహిళా సంఘాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళా సంఘాలకు తిరిగి ప్రాధాన్యం దక్కుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో మహిళా సంక్షేమం, స్వయం ఉపాధికి కొత్త ఊపిరి పోస్తున్నారని ప్రశంసించారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబాల అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పర్యాటకులకు అందుబాటులో క్యారవాన్




ఆర్డిఎస్ఎస్ పనులు త్వరతి గతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డా " వినోద్ కుమార్

**బాపట్ల, జనవరి 31,(సీమకిరణం న్యూస్) :** విద్యుత్, పరిశ్రమ, పర్యాటక సంస్థల సమీక్ష సమావేశం కలెక్టర్ కార్యాలయంలోని విసి హాల్లో హైబ్రిడ్ విధానంలో జరిగింది.సమావేశంలో కలెక్టర్ వినోద్ కుమార్ పలు అంశాలపై అధికారులతో చర్చించారు. పర్యాటక రంగంలో 20 రిసార్ట్స్ ఒప్పందాలను సమీక్షించగా, వీటిలో 12 ఒప్పందాలు పూర్తయినవి, మిగతా ఒప్పందాలు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు.కలెక్టర్ చెప్పారు,బాపట్ల-హైదరాబాద్ పర్యాటక క్యారవాన్ అందుబాటులో ఉందాని పర్యాటకులు దీన్ని టూరిజం పోర్టల్ లో బుక్ చేసుకోవచ్చునితెలిపారు. హౌస్ బోట్స్ పనులు వెటనే ప్రారంబించాలని తెలిపారు. రిసార్ట్స్ ఒప్పందం చేసిన సంస్థలకు ఒక్క విండో ద్వారా అనుమతులు ఇవ్వాలని సూచించారు.అలాగే, ప్రతి గ్రామంలో ఆర్డిఎస్ఎస్ పనులను త్వరగా పూర్తి చేయడం, ప్రజలకు మంచి విద్యుత్ సేవలు అందించడం, ప్రతి నియోజకవర్గంలో మాసమే ఎం ఎస్ ఎం ఈ పార్కులను అభివృద్ధి చేయడం, ర్యాంప్ కార్యక్రమం ద్వారా నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించడం, పెట్టుబడులను ఆకర్షించడం ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు.సమావేశంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ అంజనేయులు, జిల్లా పర్యాటక అధికారి అలీ అజ్గర్, ఏ పి ఐ ఐ సి డిప్యూటీ జనరల్ మేనేజర్ సువర్ణ ఫణి తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను దైవ సమానులుగా భావించాలి

హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరి సింహనాయుడు

విద్యార్థులకు బహుమతి ప్రధానం







**నంద్యాల ప్రతినిధి/డోన్, జనవరి 31,(సీమకిరణం న్యూస్):** నంద్యాల జిల్లా డోన్ కొత్త పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ గౌరవాధ్యక్షులు కొరపోలు నాగేంద్రప్రసాద్ శ్రీమతి విద్య ప్రవీణ ల కుమార్తె సరణి ప్రసీద కొరపోలు పుట్టినరోజు సందర్భంగా అమ్మకు ప్రేమతో అనే వ్యాసరచన , వక్తృత్వ పోటీలను నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరి సింహనాయుడు మరియు ప్రధానోపాధ్యాయులు ఏ.ఆర్ ఈశ్వర్ రావు,ఉపాధ్యాయులు రామకృష్ణ, సుదర్శనప్రసాద్, నారాయణలు మాట్లాడుతూ తల్లిదండ్రులను దైవ సమానులుగా విద్యార్థిని, విద్యార్థులు భావించాలని కోరారు. ముఖ్యంగా రైతులు రైతు కూలీలు మరియు దిగువ మధ్యతరగతి చిన్న వ్యాపారస్తుల పిల్లలు చదువుకునే ఇటువంటి పాఠశాలలో సరణి ప్రసీద పుట్టినరోజు సందర్భంగా వీరిని ప్రోత్సహించే విధంగా బహుమతులను ఏర్పాటు చేయించిన కొరపోలు నాగేంద్ర ప్రసాద్, శ్రీమతి విద్యా ప్రవీణ మరియు సరణి ప్రసీదలను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## చంద్రబాబుపై అంబటి అనుచిత వ్యాఖ్యలు నిచ్చ సంస్కృతిని నిదర్శనం

అంబటి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు డిమాండ్



**పర్చూరు, జనవరి:31,(సీమకిరణం న్యూస్) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో అంబటి రాంబాబు తీరుపై ఘాటు విమర్శలు గుప్పించారు.రాజకీయాల్లో విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలని, వ్యక్తిగత దూషణలు చేయడం దిగజారుడుతనానికి నిదర్శనమని ఏలూరి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోలికొస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తూ, అంబటి చేసిన వ్యాఖ్యలు అత్యంత నీచమైనవని ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో నోరు పారేసుకున్న కారణంగానే ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేశారని, ఘోర పరాజయం ఎదురైనా అంబటి రాంబాబుకు సిగ్గు రావడం లేదని మండిపడ్డారు. వైసీపీ మళ్లీ బూతుల సంస్కృతిని రాజకీయాల్లోకి తెస్తూ రాష్ట్ర రాజకీయాలను కలుషితం చేస్తోందని ఆరోపించారు. గొడవలు, హత్యలకు ప్రయత్నించే ధోరణిని ప్రోత్సహించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. అంబటి రాంబాబు తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బహిరంగంగా బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే ఏలూరి డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అంబటిని రాజకీయాల నుంచి బహిష్కరించాలన్నారు. తన నోరును అదుపులో పెట్టుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని స్పష్టం చేశారు.

## ఎంపిడిఓ నుంచి డిఎస్పీ కి ఎంపికైన జావేద్

జావేద్‌కు ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు



**పర్చూరు, జనవరి:31,(సీమకిరణం న్యూస్) :** ఇటీవల విడుదలైన గ్రూప్--1 పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా ఎంపికైన యద్దనపూడి ఎంపీడీఓ జావేద్ కు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల విడుదలైన గ్రూప్--1 పరీక్ష ఫలితాల్లో జావేద్ మంచి ర్యాంకు సాధించి డీఎస్పీగా ఎంపిక కావడం అభినందనీయమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. కష్టపడి, పట్టుదలతో ఎంపీడీఓ స్థాయి నుంచి డీఎస్పీ స్థాయికి చేరుకోవడం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఎమ్మెల్యే ఏలూరి ఆకాంక్షించారు.గుంటూరు జిల్లా తాడికొండ రావేల గ్రామానికి చెందిన జావేద్ కాలికట్ ఎన్ఐటీలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించారు. అనంతరం ప్రభుత్వ సేవల పట్ల ఆసక్తితో పోటీ పరీక్షలకు సిద్ధమై అటవీ శాఖలో సెక్షన్ ఆఫీసర్గా ఎంపికై పల్నాడు జిల్లా సిరిగిరిపాడులో విధులు నిర్వహించారు. 2018లో ఎంపీడీఓగా ఎంపికై, ప్రస్తుతం బాపట్ల జిల్లా యద్దనపూడి మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా విడుదలైన గ్రూప్ 1 ఫలితాల్లో డీఎస్పీగా ఎంపిక కావడం అభినందనీయమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న సింగిల్ విండో చైర్మన్ బొమ్మన రమాకాంత్ రెడ్డి



**వెల్దుర్తి, జనవరి 31,(సీమకిరణం న్యూస్ ) :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలో ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ ఆదేశాల మేరకు 15 వార్డ్ నందు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొమ్మన రమకాంతరెడ్డి చేతుల మీదుగా పింఛన్దారులకు పింఛన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీమకిరణం
కర్నూలు నంద్యాల
తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



# విద్యార్థిదశ నుంచే రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలి


### వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలను అభినందించిన జిల్లా కలెక్టర్

**బాపట్ల, జనవరి :31,(సీమకిరణం న్యూస్) :** విద్యార్థి దశ నుంచే విద్యార్థులు రహదారి భద్రత పై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా రవాణా శాఖ అధికారులు స్థానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో రహదారి భద్రత పై నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రహదారి భద్రత పై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని తద్వారా విద్యార్థులు ప్రమాదాల బారిన పడకుండా తమను తాము రక్షించుకోవడం తో పాటుగా వారి తల్లి తండ్రులకు కూడా రహదారి భద్రత పట్ల



అవగాహన కల్పించ గలుగుతారన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన పడితే విద్యార్థులు మంచి భవిష్యత్తు ను కోల్పోతారని, రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రహదారి భద్రత పై నిర్వహించిన వ్యాస రచన లో ప్రతిభ కనబరిచిన 9 వ తరగతి విద్యార్థిని లు ఎన్ స్నిగ్ధ ప్రథమ స్థానం, కె సౌందర్య ద్వితీయ స్థానం, బి సింధు తృతీయ స్థానం మరియు 6 వ తరగతి విద్యార్థి ని పి దీక్షిత కన్సోలేషన్ బహుమతు లను మరియు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. రహదారి భద్రత లో సేవలందించిన మెడికల్ ఆఫీసర్ ఎ నరేంద్ర కుమార్ మరియు సైకాలజిస్ట్ పి శ్రీమన్నారాయణ లను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి టి కె పరంధామ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్ ప్రసన్న కుమారి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి కిషోర్ బాబు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట పద్మావతి మరియు అధ్యాపకురాలు ఎన్ శివ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# స్టడీ మెటీరియల్ తో విద్యార్థులకు లబ్ధి










### విద్యార్థులు మంచి మార్కులు సాధించాలి
### యువ నాయకులు నౌషాద్
### పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**కర్నూలు ప్రతినిధి, జనవరి 31, (సీమకిరణం న్యూస్):** పదవ తరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవాలనే లక్ష్యంతో ఎస్ ఎస్ సీ స్టడీ మెటీరియల్ ను శనివారం విద్యార్థి--విద్యార్థినులకు స్థానిక నాయకులు నౌషాద్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లేబర్ కాలనీలోని గవర్నమెంట్ హై స్కూల్ ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా నౌషాద్ మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు ఈ సంవత్సరం అత్యంత కీలకమని, సాక్షి అందిస్తున్న స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఏ ప్రభుత్వంలో నైనా విద్యకు పెద్దపీట వేస్తూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను సానుకూల దిశలో ప్రోత్సహిస్తూ కృషి చేయాలని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి డ్రైవర్ కు నాలుగోసారి ఏపీఎస్ఆర్టీసీ ఉత్తమ అవార్డు

### డోన్ డిపో సత్యనారాయణకు
### మళ్లీ జిల్లా ఉత్తమ డ్రైవర్ పురస్కారం

**వెల్దుర్తి, జనవరి 31, (సీమకిరణం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) అందించే ఉత్తమ బస్సు డ్రైవర్ అవార్డును వెల్దుర్తి పట్టణానికి చెందిన మూలింటి సత్యనారాయణ (ఉరఫ్ ఎంఎస్ నారాయణ, సత్యమన్న) నాలుగోసారి అందుకున్నారు. నంద్యాల జిల్లా డోన్ డిపోలో ఆర్టీసీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న సత్యం, శనివారం జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా నంద్యాల ఆర్ఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ ఏడాది (2025-26) నంద్యాల జిల్లా ఉత్తమ డ్రైవర్‌గా ఆర్ఎం రజియా సుల్తానా, ట్రాన్స్‌పోర్టు జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు.

**సేవలు మరియు గుర్తింపు:**

1994లో ఆర్టీసీలో అపాయింట్ అయిన సత్యం, 1996లో డోన్ డిపోకు బదిలీపై వచ్చారు.

1997లో రెగ్యులరైజ్ అయిన నాటి నుంచి అదే డిపోలో బస్సు డ్రైవర్‌గా కొనసాగుతున్నారు.

రెగ్యులర్ అయిన నాటి నుంచి 13 ఏళ్లపాటు ప్రమాదరహిత డ్రైవింగ్‌తో ఉత్తమ సేవలందించారు.



ఈ సేవలకు గాను ఉమ్మడి కర్నూలు జిల్లా ఉత్తమ డ్రైవర్‌గా 2019-20, 2020-21 సంవత్సరాలలో అవార్డులు అందుకున్నారు. జిల్లా విభజన అనంతరం నంద్యాల జిల్లా ఉత్తమ డ్రైవర్‌గా 2024-25, 2025-26 సంవత్సరాలకు అవార్డులు అందుకున్నారు.

**అభినందనలు:**

ప్రస్తుతం డోన్ టు బేతంచెర్ల సర్వీసు బస్సు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ నాలుగోసారి అవార్డు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక, నగదు బహుమతి (రూ. 750లు) అందుకోవడం పట్ల సంబంధిత డిపో అధికారులు, సిబ్బంది, తోటి డ్రైవర్లు, కండక్టర్లు, సత్యం 10వతరగతి పూర్తి చేసుకున్న బ్యాచ్ నాటి వెల్దుర్తి జెడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు అభినందనలు తెలిపారు. డ్రైవర్లకు ఆయన ఆదర్శప్రాయుడయ్యాడు.



# శ్రీరంగాపురం కొండల్లో హోరాహోరీగా వృషబాల బండలాగుడు పోటీలు



**వెల్దుర్తి, జనవరి 31, (సీమకిరణం న్యూస్):** శ్రీరంగాపురం కొండల్లో కాశిరెడ్డినాయన, కోటపేట ఆంజనేయస్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన న్యూ కేటగిరి వృషబాల బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాగాయి. ఈ పోటీలను ప్రథమ బహుమతి దాత, డోన్ గురుదత్త ఫర్టిలైజర్స్ యజమాని జి రాజశేఖర్ రెడ్డి, గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు.



**పోటీల వివరాలు మరియు విజేతలు:**

ప్రథమ బహుమతి: తెలంగాణ నాగర్ కర్నూలు అంగాల రాయవరం రామచంద్రారెడ్డికి చెందిన వృషభాలు 6900 అడుగులు బండను లాగి విజేతలుగా నిలిచాయి. వీరికి రూ.40వేల నగదు బహుమతి అందజేశారు.

**ద్వితీయ బహుమతి:**

అనంతపురం నారాయణపురం షేక్ మొహమ్మద్ ఫరీద్ వృషభాలు (రూ.30వేలు).

తృతీయ బహుమతి: నంద్యాల సంజామల కానాల గుండం చెన్నారెడ్డి వృషభాలు (రూ.20వేలు).

నాలుగో బహుమతి: నంద్యాల బిల్లాలపురం భూమా గోవర్ధన్రెడ్డి బీవీకెర్ బుల్స్ (రూ.15వేలు).

ఐదో బహుమతి: కర్నూలు కొత్తపల్లె దుబ్బన్న వృషభాలు (రూ.10వేలు).

ఆరో బహుమతి (సంయుక్తంగా): బేతంచెర్ల బుగ్గన రామ్మోహన్ రెడ్డి, కొత్తపల్లె దుబ్బన్న వృషభాలు (రూ.7వేలు).

ఏడో బహుమతి (సంయుక్తంగా): గంజిగుట్టుపల్లె మాధవరెడ్డి, నాగసముద్రం జయరాంరెడ్డి వృషభాలు (రూ.5వేలు).

ఎనిమిదో బహుమతి: రాయవరం ధనుష్ రెడ్డి వృషభాలు (రూ.3వేలు).

విజేత వృషభ యజమానులకు దాతలు, నిర్వాహకులు నగదు బహుమతి అందజేశారు.

**గుండు ఎత్తు పందెం:**

గుండు ఎత్తు పందెంలో గోసానిపల్లెకు చెందిన అర్జున్ తన ప్రతిభ చాటి, మూడు దఫాలు 12 మనుముల (120 కేజీలు) గుండును ఎత్తి పడేసి 2 తులముల వెండి పతకం గెలుచుకున్నాడు.

# మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న టీడీపీ నాయకులు





**బుక్కరాయసముద్రం జనవరి 31 (సీమకిరణం న్యూస్) :** బుక్కరాయసముద్రం మండలంలో న్యూ ఎస్ సీ కాలనీ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ నిర్వహించడం విశిష్టఅతిథులుగా మండల ఎక్స్ కన్వీనర్ ఆవారి అశోక్ కుమార్, బుక్కరాయసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు బి లక్ష్మీనారాయణ, సింగిల్ విండో అధ్యక్షుడు కేసన్న, మాజీసర్పంచ్ సాకే నారాయణస్వామి,ఎక్స్ ఎంపీటీసీ చెరుకూరి నారాయణస్వామి, క్లస్టర్ ఇంచార్జ్ చితంబరి, యూనిట్ ఇంచార్జ్ యాలేటి వెంకటేష్,యాగంటి,చిన్నా ఆకులేటి, మండల నాయకులు, నరసింహులు, పెద్ద బాబయ్య, చిన్న బాబయ్య, పటేల్ బూసి, అన్నేరి నారాయణస్వామి, చెరుకూరి దాసి, మారుతి, డీలర్లు శివ, రవి, ఓబన్న, గంపన్న, సన్న, కొండప్ప, వన్నూరప్ప,కే సుబ్బయ్య,టి శ్రీకాంత్, రామాంజనేయలు, చంటి, రమేష్, మల్లి, తదితరులు పాల్గొనడం జరిగింది.

# పోలీస్ డైరిని ఆవిష్కరించిన 14వ బెటాలియన్ కమాండెంట్ ప్రభు కుమార్



**బుక్కరాయసముద్రం జనవరి 31 (సీమకిరణం న్యూస్) :**బుక్కరాయసముద్రం మండలంలోని 14 వ బెటాలియన్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం రూపకల్పన చేసిన 'పోలీస్ డైరి-2026, ను 14వ బెటాలియన్ కమాండెంట్ ప్రభు కుమార్ శనివారం జంతలూరు బెటాలియన్ లో ఆవిష్కరించారు. ఈ డైరీలో పోలీస్ అధికారులకు మరియు పోలీస్ సిబ్బందికి నిత్యం అవసరమయ్యే అన్ని రకాల కీలక సమాచారాన్ని పొందుపరచడంపై కమాండెంట్ హర్ష వ్యక్తం చేశారు. ఈ డైరి సమాచారం విధులలో ఉన్న పోలీసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రశంసించారు ఈ పోలీసు డైరి ఆవిష్కరణ కార్యక్రమంలో డియస్పి వెంకట శివారెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ మహబూబ్ బాషా , యూనిట్ డాక్టర్ ఆదిశేషు, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ ప్రదీప్ కుమార్, రామారావు, సుధీర్, రాజు మరియు ఆఫీసర్స్ సిబ్బంది పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పెద్దయ్య మరియు సభ్యులు పాల్గొనడం జరిగింది.

# టైక్వాండో విద్యార్థులకు షూ పంపిణీ




**కర్నూలు ప్రతినిధి జనవరి 31 (సీమకిరణం న్యూస్) :** స్థానిక టౌన్ మోడల్ పాఠశాల నందు టైక్వాండో సాధన చేస్తున్న క్రీడాకారులకు శనివారం రోజు పాఠశాల ఆవరణంలో షూ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా టైక్వాండో సాధన చేస్తూ జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో రానిఇస్తున్నారని టౌన్ మోడల్ పాఠశాల నందు సాధన చేస్తున్న విద్యార్థులకు సెపక్తక్రా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ జి శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయులు సుబ్రమణ్యం, నరసింహలు, నాగమణి బాయి షూ పంపిణీ చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో కర్నూలు జిల్లాకు జాతీయస్థాయిలో మరిన్ని పథకాలు తీసుకురావాలని జి శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టైక్వాండో కోచ్ సతీష్ కుమార్, గాయత్రీలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

### రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
### వాహనాల్లో అధిక లోడింగ్‌కు తావులేదు
### 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో
### మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్
### డ్రైవర్లు ప్రమాదం జరగక ముందే అప్రమత్తంగా ఉండాలి
### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి జనవరి 31 (సీమకిరణం న్యూస్):** వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్ అన్నారు. వాహనాలలో అధిక లోడింగ్ చేయడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతుందని, దీనిపై డ్రైవర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని విజయ పాల డైరీ సమీపంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారితో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఓ శివారెడ్డి, ఆర్ ఒ బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌వే ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ హెడ్ మదన్ మోహన్, చాపిరేవుల టోల్ ప్లాజా అధికారులు, లారీ మరియు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వాహనాల సంఖ్య పెరగడం వల్ల రోడ్లపై ట్రాఫిక్ సమస్య తీవ్రమైందని, అందువల్ల ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనం నడుపుతున్న సమయంలో సెల్‌ఫోన్‌లో మాట్లాడకూడదని, మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయడం అత్యంత ప్రమాదకరమని స్పష్టం చేశారు. ఫోన్ కాల్ వచ్చినప్పుడు వాహనాన్ని పక్కకు నిలిపి మాట్లాడాలని, డ్రైవింగ్ చేస్తూనే ఫోన్ మాట్లాడడం పెద్ద తప్పిదమని హెచ్చరించారు. ఒక ప్రమాదాన్ని నివారిస్తే ఒక తరాన్ని కాపాడినట్లేనని, డ్రైవర్లు అత్యంత అప్రమత్తతతో వాహనాలు నడపాలని అన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని, రోడ్డు ప్రమాదాల కారణంగా ఎవ్వరూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు రాకుండా రవాణా శాఖ అధికారులు జిల్లాలో ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజలలో ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. పోలీసు, రవాణా శాఖలు సమన్వయంతో పక్కా ప్రణాళిక రూపొందించి ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, కల్వర్టులు, అండర్ పాస్‌ల వద్ద రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అత్యధిక శాతం రోడ్డు ప్రమాదాల వల్లే ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ప్రతి ఒక్కరూ గుర్తించి, మన ప్రాంతంలో రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని స్పష్టం చేశారు. నూనెపల్లె బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటున్నందున అక్కడ బస్సుల నిలుపుదల కోసం ప్రత్యేక సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడటంకన్నా, ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా అప్రమత్తంగా ఉండి జాగ్రత్తగా వాహనాలు నడపాలని డ్రైవర్లకు సూచించారు. ప్రాణం ఎంతో విలువైనదని, రోడ్డు ప్రమాదాల కారణంగా ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ప్రతి



ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. రోడ్డు భద్రతపై ప్రజలందరూ అవగాహన పెంచుకొని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఇటీవల కాలంలో బస్సు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, చాలావరకు ప్రమాదాలకు డ్రైవర్ల నిర్లక్ష్యమే కారణమవుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి ఒంటిగంట నుంచి రెండు గంటల మధ్య ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఆ సమయంలో డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి వాహనాలు నడిపే డ్రైవర్లు పగలు సరిపడ విశ్రాంతి తీసుకొని, ఎదురుగా వస్తున్న వాహనాలను గమనిస్తూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనం నడపకముందు వాహన ఫిట్‌నెస్‌ను తప్పనిసరిగా పరిశీలించాలని, ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌తో పాటు అవసరమైన అన్ని పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. బ్యాటరీలలో మంటలు చెలరేగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనాలకు సంబంధించిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, ఇతర పత్రాలను త్వరలోనే ఆన్‌లైన్ ద్వారా సులభంగా పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, డ్రైవర్లు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని తెలిపారు. బస్సులు, టాక్సీలు, ఆటోలు తదితర వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్లే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డు



భద్రతా నియమాలను పాటించని వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ ఏడాది 2026లో జిల్లాలో రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో తగ్గించడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రమాదాల్లో కాళ్లు, చేతులు విరిగి జీవితాంతం నరకప్రాయమైన జీవితం గడపాల్సి వచ్చే పరిస్థితులు ఉంటాయని, ప్రతి డ్రైవర్ తన కుటుంబం - భార్య, పిల్లలు, తల్లిదండ్రులను గుర్తు చేసుకొని జాగ్రత్తగా వాహనం నడపాలని హితవు పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తన వ్యక్తిగత అనుభవాన్ని సంక్షిప్తంగా ప్రస్తావిస్తూ, రోడ్డు ప్రమాదంలో తన తల్లిదండ్రులను కోల్పోయిన బాధ తనకు ఇప్పటికీ వెంటాడుతుందని తెలిపారు. ఒక చిన్న నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు శాశ్వతంగా నష్టపోతాయని, అటువంటి విషాదాలు మరెవరికీ ఎదురుకాకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ హెచ్చరికలు చేస్తున్నానని పేర్కొన్నారు. ప్రతి డ్రైవర్ బాధ్యతతో వ్యవహరించి అమాయకుల ప్రాణాలను కాపాడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా లారీ మరియు ఆటో డ్రైవర్ల కోసం కర్నూలు మెడికవర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

# ఢిల్లీలో మళ్లీ పెరిగిన కాలుష్యం



న్యూఢిల్లీ:నైరుతి రుతుపవనాలు వెళ్లిపోవడంతో దేశ రాజధాని ఢిల్లీ పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. గురువారం(అక్టోబర్3)ఢిల్లీలో కాలుష్యం పెరిగినట్లు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్(ఏక్యూఐ) సూచించింది.ఢిల్లీ-గజియాబాద్ బోర్డర్‌లోని ఆనంద్ విహార్‌లో ఏక్యూఏ ఏకంగా 389గా నమోదైంది.దీంతో ఢిల్లీలో అత్యంత కాలుష్య ప్రాంతంగా ఆనంద్‌విహార్ రికార్డులకెక్కింది.ఆనంద్ విహార్ తర్వాత ముండ్కా,ద్వారకా, వాజీపూర్‌లలోనూ కాలుష్యం ఏక్యూఐపై 200 పాయింట్లుగా నమోదైంది.అయితే గురుగ్రామ్,ఫరీదాబాద్‌లలో మాత్రం కాలుష్యం ఏక్యూఐపై అత్యంత తక్కువగా 58,85గా రికార్డయింది.ఢిల్లీలో వాయు కాలుష్యం తగ్గించడానికి పంజాబ్,హర్యానా ప్రభుత్వాలు కేవలం సమావేశాలు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గురువారమే సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడం గమనార్హం.

# హైడ్రా పేరిట పేదల నివాసాలను కూల్చవద్దు

## - సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ




హైదరాబాద్: హైడ్రా పేరిట పేదల నివాసాలను కూల్చవద్దని, భూకబ్జాల నుంచి చెరువులు, కుంటలను కాపాడాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర పార్టీ నేతలు డిమాండ్ చేశారు. గురువారం విద్యానగర్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, నాయకులు కె. గోవర్ధన్, పీఓడబ్ల్యూ కన్వీనర్ సంధ్య, ఐఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, అధ్యక్షురాలు అనురాధ మాట్లాడారు. హైదరాబాద్ నగరాన్ని కబ్జాల నుంచి రక్షించడానికి రూపొందించిన హైడ్రాను నిరుపేదలు, బస్తీవాసులపై ప్రయోగించి వారికి నివాసాలు, జీవనోపాధి లేకుండా చేసే విధానాలను నిలిపివేయాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ. 2 లక్షల వరకు వెంటనే రుణమాఫీ చేయాలని, రామగుండం రాడార్ కేంద్రం ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో పీడీఎస్‌యూ ప్రదాన కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ అధిష్ఠానంపైన తప్పుడు ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆంపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ తోటకూర శ్రీకాంత్ గురువారం కుషాయిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ జి.అంజయ్యను కలిసిన ఆయన ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. మూసీ ప్రక్షాళన కోసం రూ.లక్షా యాభైవేల కోట్ల నిధులు కేటాయించారని, అందులో రూ.25వేల కోట్లు ఢిల్లీ పెద్దలకు దోచి పెట్టేందుకు మూసీ ప్రక్షాళన ప్రక్రియ చేపట్టారని కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేసినట్లు శ్రీకాంత్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేటీఆర్‌పై కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## హిమాచల్‌లో కాంగ్రెస్ సర్కారు నిర్వాకం..

# ఒక్కో మరుగుదొడ్డిపై నెలకు రూ. 25 పన్ను



షిమ్లా, : ఉచితాల పేరుతో ఊదరగొట్టి హిమాచల్‌ప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ప్రజలు చెంబట్క పోయేందుకు కూడా భయపడే పరిస్థితులు తీసుకొచ్చింది. అలవి కాని హామీలు అమలు చేసేందుకు ప్రజల నుంచి కొత్త పన్నులు వసూలు చేయాలని నిర్ణయించింది. ఆఖరికి మరుగుదొడ్లపైనా పన్ను విధించాలని నిర్ణయం తీసుకున్నది. సాధారణంగా బహిరంగ మల విసర్జనను నిర్మూలించడానికి ప్రభుత్వాలు మరుగుదొడ్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తాయి. మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ప్రజలకు నిధులు మంజూరు చేస్తాయి. కానీ, హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ సర్కారు మాత్రం తిరోగమన దిశలో వెళ్తున్నది. మరుగుదొడ్లు నిర్మించుకోవడమే ప్రజలు చేసిన తప్పు అన్నట్టుగా భారం మోపుతున్నది.

### టాయ్‌లెట్ల సంఖ్యను బట్టి ట్యాక్స్

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పట్టించుకోకుండా హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హిమాచల్ ప్రదేశ్‌ను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేసింది. ఉద్యోగులకు సమయానికి వేతనాలు కూడా ఇవ్వలేని స్థితికి కాంగ్రెస్ సర్కారు చేరుకుంది. ఈ నేపథ్యంలో ఆదాయం పెంచుకునేందుకు ఇంతవరకు వినని టాయ్‌లెట్ ట్యాక్స్‌ను ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. మరుగుదొడ్లపై పన్నులను వసూలు చేయాలని గురువారం అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. పట్టణ ప్రాంతాల్లో ఒక్కో టాయ్‌లెట్ సీటుకి నెలకు రూ.25 చొప్పున ప్రజల నుంచి వసూలు చేయాలని ఆదేశించింది. ఎన్ని టాయ్‌లెట్లు ఉంటే అన్నింటికీ ఈ పన్ను చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. ఇంతకుముందు ఇక్కడ నీటి బిల్లులు కూడా ఉండేవి కాదు. ఈ నెల నుంచే ప్రభుత్వం నెలకు రూ.100 చొప్పున నీటి బిల్లును అమలులోకి తీసుకొచ్చింది. ఇందులో రూ.30 సీవరేజి బిల్లు కాగా, మిగతాది నీటి వినియోగానికి విధిస్తుంది. హిమాచల్ ప్రదేశ్‌లో దాదాపు 10 లక్షల మంది ప్రజలు పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. వీరిపై ఈ కొత్త పన్నుల భారం పడనుంది.

## హమాస్ ప్రభుత్వాధినేత హతం..

# మూడు నెలల క్రితమే మట్టుబెట్టామన్న ఐడీఎఫ్

జెరూసలేం, : మూడు నెలల క్రితం జరిపిన ఓ దాడిలో గాజాస్ట్రిప్‌లో హమాస్ ప్రభుత్వాధినేత రౌహి ముష్తాహను హతమార్చినట్టు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ గురువారం ప్రకటించింది. ఇజ్రాయెల్ సెక్యూరిటీ ఏజెన్సీతో కలిసి ఈ దాడి చేశామని, ఇందులో రౌహితో పాటు హమాస్ పొలిటికల్ బ్యూరో భద్రత బాధ్యతలు చూసే సమేహ్ అల్ సిరాజ్, కమాండర్ సమీ ఔదేహ్‌ను హతమార్చినట్టు వెల్లడించింది. హమాస్ సీనియర్ నేతల్లో ముష్తాహ ఒకరని, హమాస్ ఉగ్రనేత యాహ్యా సిన్వర్‌కు కుడిభుజంగా అతడిని భావిస్తారని తెలిపింది. గత ఏడాది అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడికి పాల్పడి, 1,205 మంది ఇజ్రాయెలీలను హతమార్చింది. అప్పటి నుంచి గాజాపై దాడులను ప్రారంభించిన ఇజ్రాయెల్ వేలాదిమంది హమాస్ మిలిటెంట్లతో పాటు కీలక నేతలను మట్టుబెట్టింది.

### లెబనాన్ పార్లమెంటు సమీపంలో దాడి

లెబనాన్‌లోని సెంట్రల్ బీరుట్‌లో గురువారం తెల్లవారుజామున ఓ అపార్ట్‌మెంట్‌పై ఇజ్రాయెల్ దాడి చేసింది. ప్రధానమంత్రి కార్యాలయం, పార్లమెంటు, ఐరాస కార్యాలయానికి కూతవేటు దూరంలోనే జరిగిన ఈ పేలుడులో తొమ్మిది మంది మరణించారు. మరో 14 మందికి గాయాలయ్యాయి. మృతుల్లో హెజ్బొల్లా సభ్యులతో పాటు సాధారణ ప్రజలు, సహాయక చర్యల్లో ఉన్న వైద్య సిబ్బంది కూడా ఉన్నారు. బెల్జియంకు చెందిన ఇద్దరు జర్నలిస్టులకు ఈ ఘటనలో గాయాలయ్యాయి. కాగా, పేలుడు తర్వాత సల్ఫర్ లాంటి వాసన వచ్చినట్టు స్థానికులు పేర్కొన్నారు. దీంతో ఇజ్రాయెల్ ఫాస్పరస్ బాంబులను ఉపయోగిస్తున్నదని లెబనాన్ అధికారిక జాతీయ వార్తా సంస్థ ఆరోపించింది. బుధవారం దక్షిణ లెబనాన్‌లో హెజ్బొల్లా జరిపిన దాడిలో ఎనిమిది మంది ఇజ్రాయెల్ సైనికులు మరణించడంతో దాడుల తీవ్రతను ఇజ్రాయెల్ మరింత పెంచింది. కాగా, ఉత్తర ఇజ్రాయెల్‌లోని ఆ దేశ సైనికులు, సైనిక స్థావరాలే లక్ష్యంగా దాదాపు 20 క్షిపణులు, రాకెట్లతో దాడి చేసినట్టు హెజ్బొల్లా ప్రకటించింది. దక్షిణ లెబనాన్‌లో మరౌన్ అల్‌రౌస్‌లో ఇజ్రాయెల్ సైనికుల బృందంపై బాంబు దాడి చేశామని పేర్కొన్నది. ఈ దాడిలో ఇజ్రాయెల్ సైనికులు కొందరు మరణించారని తెలిపింది.

### టెల్ అవీవ్‌పై హౌతీల దాడి

ఇజ్రాయెల్ ప్రధాన నగరం టెల్ అవీవ్‌పై యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు డ్రోన్లతో దాడి చేశారు. గురువారం ఉదయం టెల్ అవీవ్‌లోని తమ కీలక లక్ష్యాలపై డ్రోన్‌లతో దాడులు చేసినట్టు హౌతీలు ప్రకటించారు. తమ దాడి విజయవంతమైందని, డ్రోన్లు లక్ష్యాలను చేరుకున్నాయని పేర్కొన్నారు.

### కాల్పుల విరమణకు అంగీకరించిన వెంటనే నస్రల్లా హత్య

ఇజ్రాయెల్ దాడిలో హెజ్బొల్లా చీఫ్ హస్సన్ నస్రల్లా మృతికి ముందు జరిగిన సంఘటనలపై లెబనాన్ విదేశాంగ మంత్రి అబ్దల్లా బౌ హబీబ్ కీలక విషయాలు వెల్లడించారు. కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ, హెజ్బొల్లా చీఫ్ నస్రల్లా అంగీకరించినట్టు చెప్పారు. నస్రల్లాను లెబనాన్ హౌజ్ స్పీకర్ నబిహ్ బెర్రీ సంప్రదించగా కాల్పుల విరమణకు ఆయన అంగీకరించారని తెలిపారు. నెతన్యాహూ సైతం 21 రోజుల కాల్పుల విరామణకు అంగీకరించారని అన్నారు.

# వంచించిన చంద్రబాబు.. దగాపడ్డ రైతన్న

కూటమి నేతల
అవమానాలు.. ఛీత్కారాలు

హామీలు అటకెక్కించి దారుణంగా
వంచించిన చంద్రబాబు

ప్రభుత్వాన్ని నిలదీస్తున్న
అన్నదాతలపై నోరు
పారేసుకుంటున్న కూటమి నేతలు

కుక్కలకున్న విశ్వాసం రైతులకు
లేదని ఎమ్మెల్యే కొలికపూడి
వివాదాస్పద వ్యాఖ్యలు

సూపర్ సిక్స్ ఊసేలేదు.. రైతు
భరోసాకూ మంగళం

రైతులకు మళ్లీ కష్టాలు..
'క్యూ' కట్టిన పాస్ పుస్తకాలు

**వైఎస్ జగన్ హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు, సబ్సిడీలు తదితర ప్రభుత్వ సేవలన్నీ అందించగా.. టీడీపీ ప్రభుత్వం రావడంతో రైతుల పరిస్థితి మళ్లీ తలకిందులైంది. గతంలో చంద్రబాబు పాలనలో వారు ఎదుర్కొన్న కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. సబ్సిడీ శనగ విత్తనాల కోసం పేర్లు నమోదు చేసుకునేందుకు గురువారం కర్నూలు జిల్లా మద్దికెరలోని రైతు సేవా కేంద్రం వద్ద రైతులు బారులుదీరారు. ఎంతసేపు నిరీక్షించినా ఉపయోగం లేకపోవడంతో.. చివరకు పాస్‌పుస్తకాలను క్యూలైన్‌లో పెట్టారు.**

అమరావతి : అన్నదాతలకు మళ్లీ కష్టకాలం దాపురించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు తమ పట్ల కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తుండడం పట్ల రైతుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఐదేళ్లుగా వారికి ఎంతగానో అక్కరకొచ్చిన రైతు సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా చాప చుట్టేస్తుండడంతో వారి భవిష్యత్ అగమ్య గోచరంగా తయారైంది. మరొక వైపు హామీల అమలుపై నిలదీస్తోన్న రైతన్నలపై కూటమి నేతలు ఇష్టానుసారం నోరు పారేసుకుంటున్నారు. 'కుక్కలకున్న విశ్వాసం రైతులకు లేదంటూ హేళనగా మాట్లాడిన తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుపై రాష్ట్రంలోని రైతులు, రైతు సంఘాల నేతలు మండిపడుతున్నారు. ఎమ్మెల్యే పదవి నుంచి ఆయన్ను సస్పెండ్ చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసి రైతుల పట్ల చిత్తశుద్ధి చాటుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. 'రైతులన్నా, వ్యవసాయం అన్నా తనకు గిట్టదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే పలు సందర్భాల్లో నిరూపించుకున్నారు. విద్యుత్ బకాయిల కోసం రోడ్డెక్కితే అన్నదాతల గుండెల్లో తూటాలు దింపి గుర్రాలతో తొక్కించిన వ్యక్తిలో మార్పు వస్తుందని భావించడం అత్యాశే అవుతుంది' అని నాటి ఘటనను గుర్తు చేసుకుని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రతి రైతుకు రూ.20 వేల సాయమేది?

ఇప్పుడు అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామంటూ సూపర్ సిక్స్ హామీల పేరుతో కూటమి నేతలు రైతులను నమ్మించారు. కానీ పగ్గాలు చేపట్టి నాలుగు నెలలు కావస్తున్నా ఒక్కటంటే ఒక్క హామీ అమలు చేసిన పాపాన పోలేదు. అధికారిక లెక్కల ప్రకారం రాష్ట్రంలో 76 లక్షల మంది రైతులు ఉన్నారు. వారిలో సన్న, చిన్నకారు రైతులే 68 లక్షల మంది. సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం ఇవ్వాల్సి ఉంది. ఈ లెక్కన ఏటా రూ.15,214 కోట్లు జమ చేయాలి. కేంద్ర ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన వారం రోజుల్లోనే పీఎం కిసాన్ కింద తొలి విడతలో 40.91 లక్షల మందికి రూ.824.61 కోట్లు జమ చేసింది. రెండో విడత ఈ నెల 5న జమ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్రంలో మాత్రం కూటమి ప్రభుత్వం తాము ఇచ్చిన హామీ మేరకు కనీసం ఒక విడత సాయం కూడా జమ చేయలేదు. పెట్టుబడి కోసం రైతులు రూ.3%-%5 చొప్పున వడ్డీలకు ప్రైవేటు వ్యాపారస్తుల నుంచి అప్పులు చేయాల్సిన అగత్యం వచ్చింది.

### పరిహారం అందక పడరానిపాట్లు

రైతులపై పైసా భారం పడకుండా ఐదేళ్ల పాటు నోటిఫై పంటలకు యూనివర్సల్ కవరేజ్ కల్పిస్తూ ఉచిత పంటల బీమా పథకాన్ని గత జగన్ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసింది. ఈ పథకం ద్వారా ఏటా ఏ సీజన్‌లో జరిగిన నష్టానికి సంబంధించిన బీమా పరిహారాన్ని ఆ మరుసటి ఏడాది అదే సీజన్ ప్రారంభంలోనే ఇస్తూ రైతులకు అండగా నిలిచింది. 2019%-%23 మధ్య 54.55 లక్షల మందికి రూ.7,802.05 కోట్ల బీమా పరిహారం చెల్లించింది. 2023%-%24 సీజన్‌లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. రైతుల వాటాతో సహా రాష్ట్ర ప్రభుత్వ వాటా మొత్తం రూ.1278.80 కోట్ల ప్రీమియం మొత్తాన్ని జమ చేసే సమయంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ బకాయిలు చెల్లించకుండా ఎగనామం పెట్టడంతో ఆ సీజన్‌కు సంబంధించి పంట నష్టపోయిన 15 లక్షల మంది రైతులకు రూ.1,568 కోట్ల బీమా పరిహారం అందకుండా పోయింది. జాతీయ స్థాయిలో ప్రశంసలందుకున్న ఈ పథకాన్ని ప్రస్తుత రబీ సీజన్ నుంచి నిలిపి వేస్తున్నట్టు ప్రభుత్వం చేసిన ప్రకటన రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. కంపెనీలు నిర్దేశించే ప్రీమియం మొత్తం (8 శాతం)లో ఖరీఫ్‌లో 2 శాతం, రబీలో 1.5 శాతం చొప్పున రైతులు చెల్లించాల్సి ఉంటుంది. 50:50 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలి. ఈ లెక్కన ఏటా రూ.800 కోట్ల నుంచి రూ.1,000 కోట్ల వరకు భారం పడనుండడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు.

### ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలూ ఎగ్గొట్టారు..

2023 ఖరీఫ్ సీజన్‌లో పంటలు నష్టపోయిన 10.44 లక్షల మందికి రూ.1289.57 కోట్లు జమ చేసేందుకు గత జగన్ ప్రభుత్వం ఏర్పాట్లు చేయగా, కోడ్ సాకుతో కూటమి నేతలు అడ్డుకున్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఈసీ అనుమతితో 8.89 లక్షల మంది రైతులకు రూ.1,126.31 కోట్లు జమ చేశారు. వివిధ రకాల సాంకేతిక కారణాల వల్ల 1.54 లక్షల మందికి రూ.163.12 కోట్లు జమ కాలేదు. ఈ బకాయిల కోసం వ్యవసాయ శాఖ పంపిన ప్రతిపాదనలను కూటమి ప్రభుత్వం బుట్ట దాఖలు చేసింది. మరో పక్క 2023%-%24 రబీ సీజన్‌లో 6 జిల్లాల్లోని 87 మండలాల్లో కరువు ప్రభావం ఉన్నట్లు గుర్తించారు. పోలింగ్ అనంతరం ఈసీ అనుమతితో పంట నష్టం తుది అంచనాలు తయారు చేశారు. 2.52 లక్షల హెక్టార్లలో పంటలు దెబ్బతిన్న 2.32 లక్షల మంది రైతులకు రూ.164.05 కోట్లు చెల్లించాలని లెక్క తేల్చారు. ఈ మొత్తాన్ని వైఎస్సార్ రైతు భరోసాతో పాటు జూన్‌లో జమ చేసేందుకు వైఎస్ జగన్ ప్రభుత్వం సంకల్పించింది. కాగా ఈ కరువు సాయం కోసం పంపిన ప్రతిపాదనలను సైతం కూటమి ప్రభుత్వం బుట్ట దాఖలు చేసింది. 2023%-%24 సీజన్‌కు సంబంధించి రూ.327.71 కోట్ల కరువు బకాయిలు 3.91 లక్షల మంది రైతులకు అందకుండా చేసి, వారి నోట్లో మట్టికొట్టింది. దారంగా ఆదుకోవాల్సింది పోయి కోతలు ఒకపక్క వరదలు, మరో పక్క తీవ్ర వర్షాభావ పరిస్థితుల ఉన్న రాష్ట్రంలో లక్షలాది ఎకరాలు సాగు చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఈ కష్టకాలంలో రైతులను ఊదారంగా ఆదుకోవాల్సింది పోయి అంచనాలను కుదించి అడ్డగోలుగా పరిహారం ఎగవేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కింది. జూలైలో కురిసిన వర్షాలకు తొలుత 16 జిల్లాల్లో 1.65 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్టుగా గుర్తించారు. చివరికి దానిని 4 జిల్లాల్లో 54 వేల ఎకరాలకు పరిమితం చేశారు. 29,944 మంది రైతులకు రూ.37.33 కోట్లు పరిహారం చెల్లించాలని లెక్క తేల్చారు. కానీ ఆచరణకు వచ్చేసరికి కేవలం 23 వేల మందికి మాత్రమే రూ.25.75 కోట్లకు కుదించేశారు. సాంకేతిక కారణాల సాకుతో ఐదారు వేల మందికి ఆరు కోట్లకుపైగా జమ కావాల్సిన పరిస్థితి నెలకొంది. సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలు, వరదలకు తొలుత 5.93 లక్షల ఎకరాల్లో పంటలు నష్టపోయినట్టుగా లెక్క తేల్చారు. పంటలతో పాటు పాడి, ఆక్వా, మత్స్యకారులకు కలిపి రూ.557 కోట్ల పరిహారం ఇవ్వాలని అంచనా వేశారు. ఆచరణకు వచ్చేసరికి 2.15 లక్షల మందికి మాత్రమే రూ.319.59 కోట్లుగా కుదించేశారు. సాంకేతిక కారణాలతో 50 వేల మందికి రూ.100 కోట్లకు పైగా జమ కావాల్సి ఉంది. మరో పక్క వర్షాభావ పరిస్థితులతో అల్లాడుతున్న రాయలసీమ రైతులకు అధిక వర్షాల సాకుతో కరువు సాయం ఊసెత్తడం లేదు.

### వైఎస్ జగన్ ప్రభుత్వం ఉండి ఉంటే..

ప్రస్తుతం వైఎస్ జగన్ ప్రభుత్వం ఉండి ఉంటే.. జూన్‌లో తొలి విడత వైఎస్సార్ రైతు భరోసా సాయం అందేది. గత సీజన్ మాదిరిగానే ఈ ఏడాది కూడా 53.58 లక్షల మందికి మే నెలలో రూ.7500, అక్టోబర్‌లో రూ.4000 చొప్పున జమ చేసేవారు. 2023 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన బీమా పరిహారం సైతం తొలి విడత భరోసా సాయంతో కలిపి అందించేవారు. ఈ లెక్కన రెండు విడతల్లో కలిపి రూ.6 వేల కోట్లకు పైగా పెట్టుబడి సాయం, 23 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రూ.1,568 కోట్ల బీమా పరిహారం రైతుల ఖాతాలకు జమయ్యేది. ఖరీప్, రబీ సీజన్‌లకు సంబంధించిన కరువు సాయం బకాయిలు రూ.327.71 కోట్లు కూడా జమయ్యేవి. ఇలా దాదాపు రూ.8,058 కోట్లు రైతుల ఖాతాలకు చేరేది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు పూర్తి స్థాయిలో పరిహారం జమయ్యేది.

### కొలికపూడిని సస్పెండ్ చేయకపోతే ఉద్యమిస్తాం


ఎమ్మెల్యేగా 100 రోజులు కూడా పూర్తి కాకముందే ఆడ వారిని లైంగిక వేధింపులకు గురి చేస్తూ, రైతులను కుక్కలతో పోల్చిన ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావును తక్షణమే ఎమ్మెల్యే పదవి నుండి తొలగించాలి. టీడీపీ నుంచి సస్పెండ్ చేయాలి. అలా చేయని పక్షంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసనలు, పోరాటాలను ఉధృతం చేస్తాం. పోతిరెడ్డి భాస్కర్, ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి, వైఎస్సార్ జిల్లా

### దుర్మార్గపు వ్యాఖ్యలవి

భారతదేశంలో రైతులను అన్నదాతగా అందరూ దైవంలా కొలుస్తుంటారు. అటువంటి రైతులను తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కుక్కలతో పోల్చడం దుర్మార్గం. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై ప్రతి రైతు స్పందించాల్సిన అవసరం ఉంది. రైతులకు ఎమ్మెల్యే కొలికపూడి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలి. ట బొప్పన సుబ్బారావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్, హుకుంపేట, తూర్పుగోదావరి జిల్లా హామీల మాటేమిటి? సూపర్ సిక్స్‌లో ప్రతి రైతుకు రూ.20 వేలు పెట్టుబడి సాయం చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైంది. ఖరీఫ్ సీజన్ కూడా ముగిసిపోయింది. అయినా ఒక్క విడత పెట్టుబడి సాయం కూడా జమ చేయలేదు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులు పెట్టుబడి కోసం నానా అగచాట్లు పడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, రైతులను అవహేళన చేస్తూ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అవమానకరంగా మాట్లాడడం దుర్మార్గం. రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే రైతుల తరపున ఆందోళన చేస్తాం.

# రెడ్ మార్కింగ్‌లో లక్షన్నర ఇండ్లు?

# కలవరపెడుతున్న మూసీ సుందరీకరణ మ్యాప్!




**రివర్ బెడ్ పరిధిలో ఐదారు వేల లోపు నిర్మాణాలే**
**బఫర్‌జోన్ దాకా విస్తరిస్తే భారీ సంఖ్యలో కూల్చివేతలు**
**ఇప్పటికే రివర్‌బెడ్ పరిధిలో మొదలైన కూల్చివేతల పర్వం**
**సుందరీకరణ ప్రాజెక్టులో కనిపించని భూసేకరణ ప్రక్రియ**
**నేలకూల్చే నిర్మాణాల లెక్కపై స్పష్టత ఇవ్వని యంత్రాంగం**

తెలంగాణలోని ప్రభుత్వ స్థలాల పరిరక్షణే తమ ధ్యేయమని రేవంత్‌రెడ్డి సర్కార్ చెప్తున్నది. హైడ్రా ఏర్పాటుకు దీన్ని ఒక కారణంగా కూడా చూపిస్తున్నది. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్నందునే చెరువులు, మూసీ తీరంలో ఇండ్లను కూల్చివేస్తున్నట్టు అది సమర్థించుకుంటున్నది. అయితే ఒకవైపు ప్రభుత్వ స్థలాలను కాపాడటమే తన లక్ష్యమని చెప్తూ పేదల ఇండ్లను బుల్డోజర్లతో కూలగొడుతున్న ప్రభుత్వం మరోవైపు అత్యంత విలువైన ప్రభుత్వ భూములపై పెద్దలు కన్నేస్తే మిన్నకుంటున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. కొండొకచో హైదరాబాద్‌లోని వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని బడావ్యాపారులకు, పాలకపార్టీ ముఖ్యులకు కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న విమర్శలూ వినవస్తున్నాయి. దేశంలోనే పేరుమోసిన, రాహుల్‌గాంధీ నిత్యం విమర్శించే వ్యాపారవేత్త గౌతమ్ అదానీ బుధవారం హైదరాబాద్‌కు రావడం, రాష్ట్ర రెవెన్యూ మంత్రితో రహస్య సమావేశం జరపడం ఈ విమర్శలకు బలంచేకూరుస్తున్నది. మూసీ సుందరీకరణలో భాగంగా దాదాపు లక్షన్నర ఇండ్లు నేలమట్టం కాబోతున్నాయా? మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) రూపొందించిన గూగుల్ మ్యాప్‌ను పరిశీలిస్తే ఈ సందేహమే కలుగుతున్నది. ఈ మ్యాప్ ప్రకారం.. ఎఫ్ఆర్ఎల్ (ఫుల్ రివర్‌లెవల్) గీతలోపు ఉన్న నిర్మాణాలే పుట్టగొడుగుల్లా కనిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం అక్కడి నుంచి బఫర్‌జోన్‌ను లెక్కిస్తే, దాని పరిధిలోకి వచ్చే వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. దీంతో సుందరీకరణ ప్రాజెక్టు తమ పాలిట పిడుగుగా మారుతుందనే ఆందోళన వారిలో వ్యక్తమవుతున్నది. రెవిన్యూ, నీటిపారుదల వంటి పలు శాఖలతో సమన్వయం చేసుకొంటూ ఎంఆర్‌డీసీఎల్ అధికారులు రూపొందించిన మ్యాప్ ప్రకారం.. హిమాయత్‌సాగర్ నుంచి వచ్చే అవుట్‌ఫ్లో, ఉస్మాన్‌సాగర్ (గండిపేట) నుంచి వచ్చే అవుట్‌ఫ్లో వేర్వేరుగా ప్రవాహ మార్గాల్లో వచ్చి లంగర్‌హౌస్ సమీపంలో ఒకే మార్గంగా కలుస్తాయి. అక్కడినుంచి మూసీ నది నల్లగొండ జిల్లాలోనూ ప్రవహించి.. ఆపై కృష్ణా నదిలో కలుస్తుంది. ఉస్మాన్‌సాగర్ నుంచి లంగర్‌హౌస్ సమీపంలోని బాపూఘాట్ వరకు సుమారు 11.7 కిలోమీటర్ల మేర మూసీ ప్రవహిస్తుంది. అదేవిధంగా ఈసా నది హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు దాదాపు తొమ్మిది కిలోమీటర్ల మేర ప్రవహిస్తుంది. ఆపై రెండూ కలిసే ప్రవహించే మార్గంలో సుమారు 45 కిలోమీటర్ల వరకు అంటే గౌరెల్లి వరకు ఎంఆర్‌డీసీఎల్ అధికారులు మ్యాప్‌ను రూపొందించారు.


### భయపెడుతున్న బఫర్‌జోన్

ఎంఆర్‌డీసీఎల్ అధికారులు రూపొందించిన మ్యాప్‌లో రెండు నదుల ప్రవాహ మార్గం అవుటర్ రింగు రోడ్డు వరకు దాదాపు 54 కిలోమీటర్ల మేర ఉన్నది. మూసీ రివర్ బెడ్‌ను అధికారులు రెడ్ మార్క్‌తో గుర్తించారు. అందుకే ఇటీవల కూల్చివేసిన ఇండ్లతోపాటు ఇప్పటికే వేలాది ఇండ్లపై రెడ్ మార్కుగా ఆర్‌బీ-ఎక్స్ (రివర్ బెడ్)ను ముద్రించారు. ఈ రెడ్ మార్కును పరిశీలిస్తే, రంగారెడ్డి-హైదరాబాద్-మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల పరిధిలో గరిష్ఠంగా ఐదు వేల నిర్మాణాల వరకు వస్తాయని ప్రాథమిక అంచనా. రివర్ బెడ్‌లో ఉన్న ఈ నిర్మాణాల కూల్చివేత ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. మ్యాప్‌లో సూచించిన మరో బ్లూ మార్క్ ఎఫ్‌ఆర్‌ఎల్ (ఫుల్ రివర్ లెవల్) అంటే గరిష్ఠ నదీ ప్రవాహాన్ని సూచిస్తుంది. దీని పరిధిలోని నిర్మాణాలను చూస్తుంటే 'అమ్మో%ో% ఇన్ని నిర్మాణాలను తొలగించాలా?' అనే భావన కలుగుతుంది. ఎఫ్‌ఆర్‌ఎల్ నుంచి నిబంధనల ప్రకారం బఫర్‌జోన్ 30 మీటర్ల మేర ఉంటుంది. ప్రస్తుతానికి అధికారులు మ్యాప్‌లో బఫర్‌జోన్‌ను గుర్తించలేదు. దీనిని కూడా గుర్తిస్తే ఎన్ని వేల నిర్మాణాలను తొలగించాల్సి వస్తుందో అంతుబట్టడం లేదు. సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా నదీ మార్గం వెంట పెద్ద ఎత్తున రహదారులు, ఎలివేటెడ్ కారిడార్లు, మెట్రో మార్గాలు, ఆకాశహర్మ్యాలు నిర్మిస్తామని ప్రభుత్వం చెప్తున్నది. ఈ లెక్కన ముందు బఫర్‌జోన్‌ను కూడా స్వాధీనం చేసుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అదే జరిగితే 54 కిలోమీటర్ల మేరలో లక్షన్నర వరకు నిర్మాణాలు ఉండొచ్చని మూసీపై అధ్యయనం చేస్తున్న నిపుణుడు ఒకరు అభిప్రాయపడ్డారు. అధికారులు మాత్రం ప్రస్తుతం రివర్‌బెడ్‌కు మాత్రమే పరిమితం అవుతున్నామని చెప్తున్నారు. మున్ముందు రేవంత్ సర్కారు అడుగులు ఎలా ఉంటాయనేది ఎవరికీ అంతుబట్టడం లేదు. ఇందుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ గతంలో చేసిన వ్యాఖ్యలే నిదర్శనం. ఎందుకంటే ఆయన గతంలో పలు మీడియా ఇంటర్వ్యూల్లో మాట్లాడుతూ%ో% తొలుత కేవలం ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాలను మాత్రమే కూల్చివేస్తామని, ఆపై బఫర్‌జోన్‌కు వెళ్తామని చెప్పారు. కానీ ఇప్పటివరకు హైడ్రా చేపట్టిన కూల్చివేతల్లో ఎఫ్‌టీఎల్‌తోపాటు బఫర్‌జోన్ నిర్మాణాలు కూడా ఉన్నాయి. ఒక్కసారి బుల్డోజర్‌కు మార్గం సుగమం అయిందంటే రివర్‌బెడ్, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ అనే తేడా ఉండదనేది హైడ్రా కూల్చివేతలతోనే స్పష్టమైంది. అందుకే అసలు మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో ఎన్ని నిర్మాణాలను సేకరిస్తారు? ఎన్ని మీటర్ల మేర సుందరీకరణ చేపడతారు? అనే వివరాలను ప్రభుత్వం వెల్లడించాలని మూసీపై అధ్యయనం చేస్తున్న నిపుణులు డిమాండు చేస్తున్నారు.

### హుడా అనుమతులున్నా రెడ్ మార్కులోనే!

మూసీ రివర్ బెడ్‌లో ఉన్న నిర్మాణాలు అక్రమమంటూ ప్రభుత్వం వాటిని నేలమట్టం చేస్తున్నది. ఇప్పటివరకు కూల్చివేసిన 150 నిర్మాణాలకు పెద్దగా అనుమతులు లేవని తెలిసింది. దీంతో ప్రభుత్వం వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని, వారిలో కొందరిని ఒప్పించి ఇండ్లను కూల్చివేసింది. కానీ, హైదర్‌షాకోట్, అత్తాపూర్, దిగువన ఉన్న నాగోల్ పరిసర ప్రాంతాల్లోని వేలాది నిర్మాణాలకు నిబంధనల ప్రకారం అనుమతులు ఉన్నాయి. దశాబ్దాలుగా వారంతా ఆస్తిపన్ను, నీటిబిల్లు, కరెంటు బిల్లులు చెల్లిస్తున్నారు. అంతేకాదు, లంగర్‌హౌస్ పరిసర ప్రాంతంలో ఏకంగా హుడా లేఅవుట్‌లో దశాబ్దాల క్రితం చేపట్టిన నిర్మాణాలకు సైతం రెడ్‌మార్కు వేశారు. అంటే గతంలో అనుమతులు ఉన్నవే రివర్‌బెడ్‌లో ఉంటే, దాని అవతల ఉండే ఎఫ్‌ఆర్‌ఎల్, బఫర్‌జోన్ పరిస్థితి ఏమిటనేది అంతుబట్టడం లేదు.

## సీనియర్లకు ఇప్పుడిదే బెస్ట్ ఆప్షన్.. ఈ బ్యాంకుల్లో 9.1 శాతం వడ్డీ.. రూ.5 లక్షలకు ఎంతొస్తుందంటే?




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును తగ్గించిన క్రమంలో దిగ్గజ బ్యాంకులన్నీ డిపాజిట్లపై వడ్డీ రేట్లను తగ్గించేస్తున్నాయి. పెద్ద బ్యాంకుల్లో ప్రస్తుతం చాలా తక్కువ వడ్డీ వస్తోంది. ఇలాంటి తరుణంలో సీనియర్ సిటిజన్లకు ఉన్న ఏకైక మార్గం స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు. వాటిల్లో ఇప్పటికీ 9.10 శాతం వరకు వడ్డీ లభిస్తోంది. మరి ఏ బ్యాంకులో ఎంత? రూ.5 లక్షలు జమ చేస్తే ఎంతొస్తుంది? అనేది ఇప్పుడు మనం తెలుసుకుందాం.దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును తగ్గించింది. వరుసగా రెండు ద్వైమాసికాల్లో పాలసీ రేటును 50 బేసిస్ పాయింట్ల మేర కోత పెట్టింది. ఇది గృహ, వాహన, వ్యక్తిగత రుణాలు తీసుకున్న వారికి భారం తగ్గిస్తుంది. అయితే, అదే సమయంలో బ్యాంకుల్లో డబ్బులు దాచుకునే వారికి ఆదాయాన్ని తగ్గించివేస్తుంది. ఎందుకుంటే బ్యాంకులు డిపాజిట్ల వడ్డీ రేట్లను సైతం కోత పెడుతున్నాయి. ఇప్పటికే దిగ్గజ బ్యాంకులన్నీ పొదుపు ఖాతాలు, ఫిక్సడ్ డిపాజిట్ల వడ్డీ రేట్లను తగ్గించాయి. మరిన్ని బ్యాంకులు అదే దారిలో నడుస్తున్నాయి. ఈ క్రమంలో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ కోరుకునే వారు, ముఖ్యంగా 60 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్లకు ఉన్న ఏకైక మార్గం స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు.ఎలాంటి రిస్క్ లేకుండా స్థిరమైన ఆదాయం కోరుకునే వారిలో సీనియర్ సిటిజన్లు ముందు వరుసలో ఉంటారు. వారంతా బ్యాంకుల్లో అధిక వడ్డీ ఇచ్చే డిపాజిట్ పథకాల్లో ఎఫ్‌డీ చేస్తుంటారు. అయితే, ఇప్పుడు బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తుండడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితి. అయితే, ఇప్పటికీ పలు బ్యాంకులు గరిష్ఠ వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. ఎస్‌బీఐ, పీఎన్‌బీ, హెచ్‌డీఎఫ్‌సీ వంటి పెద్ద బ్యాంకులను మించి అధిక వడ్డీ ఇస్తున్నాయి. అందులో స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు ముందున్నాయి. గరిష్ఠంగా 9.10 శాతం వడ్డీ ఇస్తున్నాయి. చాలా బ్యాంకుల్లో 3 ఏళ్ల మెచ్యూరిటీ టెన్యూర్ పై గరిష్ఠ వడ్డీ రేట్లు కల్పిస్తున్నాయి.


### రూ.5 లక్షలు జమ చేస్తే ఏ బ్యాంకులో ఎంతొస్తుంది?

ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ప్రస్తుతం గరిష్ఠంగా 9.10 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది. రూ.3 కోట్ల లోపు ఉండే రిటైల్ టర్మ్ డిపాజిట్లపై 3 ఏళ్ల టెన్యూర్ ద్వారా ఈ వడ్డీ రేటును ఇస్తోంది. దీని ప్రకారం ఒక సీనియర్ సిటిజన్ ఇందులో రూ.5 లక్షలు జమ చేశాడు అనుకుందాం. మెచ్యూరిటీ తర్వాత చేతికి రూ. 6,36,000 వరకు అందుతాయి.ఇక నార్త్ ఈస్ట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ సీనియర్లకు 9 శాతం వరకు వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది. ఇందులో రూ.5 లక్షలు జమ చేస్తే 3 ఏళ్ల తర్వాత చేతికి రూ. 6,34,595 వరకు అందుతాయి. అలాగే జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో గరిష్ఠ వడ్డీ రేటు 8.75 శాతంగా ఉంది. ఈ రెండు బ్యాంకుల్లో 3 ఏళ్ల కాలపరిమితిపై రూ.5 లక్షలు జమ చేస్తే మెచ్యూరిటీ తర్వాత చేతికి రూ. 6,30,800 వరకు అందుతాయి. ఇక యూనిటీ స్మాల్ ఫైన్స్ బ్యాంక్ 8.65 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. దీని ప్రకారం రూ.5 లక్షలపై అసలు, వడ్డీ కలిపి చేతికి రూ. 6,29,350 వరకు వస్తాయి. ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో వడ్డీ రేటు 8.25 శాతంగా ఉంది. దీని ప్రకారం చూస్తే రూ.5 లక్షలపై 3 ఏళ్ల తర్వాత చేతికి రూ. 6,23,350 వరకు అందుతాయి.

## ట్యాక్స్ పేయర్లూ.. దొరికితే జైలుకే.. వారిపై ఐటీ శాఖ గట్టి నిఘా, కీలక ఆదేశాలు!

ఆదాయపు పన్ను శాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. టాప్ అడ్వాన్స్ ట్యాక్స్ పేయర్లపై ప్రత్యేక నిఘా పెట్టాలని నిర్ణయించింది. ఎక్కువ మొత్తంలో ముందస్తు పన్ను చెల్లిస్తున్న వారిని దగ్గరుండి పర్యవేక్షించాలని ఐటీ విభాగానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఆదేశాలు జారీ చేసింది. ఇక బోగస్ క్లెయిమ్స్ చేస్తే కటకటాల పాలు కావాల్సి వస్తుంది చూసుకోండి.కొత్త ఆర్థిక సంవత్సరం మొదలైన క్రమంలో ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చే వారు ఐటీ రిటర్నులు ఫైల్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. రూ. 10 వేలకు పైగా పన్ను చెల్లించే వారు అడ్వాన్స్‌గా ట్యాక్స్ కడుతుంటారు. వారంతో అదనపు పన్ను చెల్లింపులపై మినహాయింపులు, తగ్గింపులు కోరుతూ క్లెయిమ్స్ సమర్పించి తిరిగి పొందుతుంటారు. ఇందంతా ప్రతి సంవత్సరం సాధారణంగా జరిగే ప్రక్రియే. అయితే, ఆదాయపు పన్ను చట్టంలోని చిన్న చిన్న లొసుగులను ఆసరాగా చేసుకుని కొందరు బోగస్ క్లెయిమ్స్ చేస్తున్నట్లు ఐటీ విభాగం గుర్తించింది. అలాగే మినహాయింపులు, తగ్గింపు కోరుతూ నకిలీ క్లెయిమ్స్ చేసే వారిని గుర్తించే పనిలో పడింది. అలాంటి వారందరినీ గుర్తించాలని ఐటీ విభాగానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి (%జదీఱ%) ఆదేశాలు జారీ చేసింది.అలాగే టాప్ అడ్వాన్స్ ట్యాక్స్ పేయర్లు అంటే ఎక్కువ మొత్తంలో ముందస్తుగా పన్నులు చెల్లిస్తున్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని, వారిని దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదాయపు పన్ను (ఐటీ) విభాగానికి సీబీడీటీ ఆదేశాలు జారీ చేసింది. అధిక మినహాయింపులు, తగ్గింపులు పొందేందుకు బోగస్ క్లెయిమ్స్ చేస్తే గుర్తించాలని తెలిపింది. నకిలీ క్లెయిమ్స్‌ను గుర్తించడం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లను పెంచే వ్యూహాన్ని అనుసరించాలని సూచించింది. నకిలీ క్లెయిమ్స్ చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. కొన్నిసార్లు జైలుకు సైతం వెళ్లాల్సి వస్తుందని గుర్తు చేసింది. మినహాయింపులు, తగ్గింపుల కోసం బోగస్ క్లెయిమ్స్ చేయొద్దని స్పష్టం చేసింది.ఈ ఆర్థిక సంవత్సరం 2025- 26 కోసం ఇటీవలే కేంద్ర కార్యాచరణ ప్రణాళిక (సీఏపీ)ని సీబీటీడీ ఇటీవలే విడుదల చేసింది. ఇది ఆదాయ సేకరణకు సంబంధించిన విభాగంలో కీలక పనితీరు ప్రాంతాలను నడిపించేందుకు మార్గదర్శకంగా పని చేస్తుందని పేర్కొంది. మరోవైపు.. ఫిబ్రవరిలో సమర్పించిన బడ్జెట్ అంచనాల ప్రకారం ప్రస్తుత ఆర్థిక ఏడాదికి ప్రత్యక్ష పన్నుల విభాగం కింద ఐటీ విభాగానికి కేంద్రం రూ. 25.20 లక్షల కోట్ల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇందులో రూ. 10.82 లక్షల కోట్లు కార్పొరేట్ పన్నులు ఉండగా.. రూ. 13.60 లక్షల కోట్లు కార్పొరేటేతర పన్ను (వ్యక్తిగత ఆదాయపు పన్ను వంటివి), రూ.78 వేల కోట్లు సెక్యూరిటీల ట్రాన్సాక్షన్ ట్యాక్స్ వంటివి ఉన్నాయి. 2024- 25లో నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ. 22.37 లక్షల కోట్లుగా నిర్దేశించింది. అయితే, అది స్వల్పంగా తగ్గి రూ. 22.26 లక్షల కోట్లు వసూలైంది.

## ట్రంప్ రాకతో 'హైదరాబాద్ రియాల్టీ'కి కొత్త జోష్.. వేల కోట్ల పెట్టుబడి.. సిటీలోనే ఎత్తైన టవర్లు!



ప్రస్తుతం స్తబ్దుగా కొనసాగుతున్న హైదరాబాద్ స్థిరాస్తి మార్కెట్లో కొత్త జోష్ రానుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అంబానీలకు చెందిన కంపెనీలు స్థానిక మార్కెట్లోకి ప్రవేశిస్తున్నాయి. వారు నిర్మించబోయే టవర్లపై ప్రస్తుతం చర్చ కొనసాగుతోంది. హైదరాబాద్‌లోనే అత్యంత ఎత్తైన టవర్లను నిర్మించనున్నారని, వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెడుతున్నట్లు సమాచారం. మరి ఆ వివరాలు తెలుసుకుందాం.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీ భారత్‌లోని పలు నగరాలకు విస్తరిస్తోంది. ఇప్పటికే ముంబై, పుణె, గుర్గావ్, కోల్‌కతా వంటి నగరాల్లో ట్రంప్ టవర్లను నిర్మించారు. ఈ క్రమంలోనే దక్షిణ భారత్‌లోకి అడుగు పెట్టేందుకు స్థానిక నిర్మాణ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటోంది. దక్షమాదిలో రూ.6-7 వేల కోట్లు పెట్టుబడి పెట్టాలని ట్రంప్ కంపెనీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందుకు తగినట్లుగానే హైదరాబాద్ లోని కోకాపేటలో ట్రంప్ టవర్ల నిర్మాణానికి స్థానిక సంస్థ ఐరా రియాల్టీతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకుంది.కోకాపేటలో ట్రంప్ టవర్లు నిర్మించేందుకు అనుమతుల కోసం దరఖాస్తు చేసినట్లు ఐరా రియాల్టీ తెలిపింది. రెండు వారాల్లో అనుమతి వచ్చే అవకాశం ఉందని, ఆ తర్వాత పూర్తి వివరాలు బహిర్గతం చేస్తామని కంపెనీ వర్గాల ద్వారా తెలిసింది. మొత్తం 63 అంతస్తుల్లో జంట టవర్లను నిర్మించనున్నారని, అవి నగరంలోనే అత్యంత ఎత్తైనా టవర్లుగా నిలవనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కోకాపేటలో అత్యంత ఎత్తైన భవనం 57 అంతస్తులతో ఉంది. ఇదే స్థాయిలో నిర్మించేలా మరిన్ని కంపెనీలు అనుమతుల కోసం దరఖాస్తు చేసినట్లు సమాచారం.మరోవైపు.. అపర కుబేరుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ సైతం హైదరాబాద్‌లోకి అడుగుపెట్టాలని భావిస్తున్నారుప. పశ్చిమ హైదరాబాద్‌లో వివాదాలు లేని భూమి కోసం అన్వేషిస్తున్నారట. భూమి కలిగిన స్థానిక రియల్ ఎస్టేట్ కంపెనీలతోనూ ఆయన చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

## ఈ ఒక్క కార్డ్ ఉంటే.. నెలకు రూ.3 వేల పెన్షన్.. ఉచితంగా రూ.2 లక్షల బీమా సహా మరెన్నో..!




కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకంలో చేరి కార్డు తీసుకుంటే నెలకు రూ. 3 వేల పెన్షన్, ఉచితంగా రూ. 2 లక్షల ప్రమాద బీమా సహా చాలా బెనిఫిట్స్ పొందవచ్చు. 18 నుంచి 40 సంవత్సరాలలోపు వారు ఇందులో చేరవచ్చు. ఇప్పటికే 30.42 కోట్ల మంది ఇందులో చేరినట్లు కేంద్రం తెలిపింది. మల్టిపుల్ బెనిఫిట్స్ అందిస్తోన్న ఈ కేంద్ర పథకం గురించిన పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.దేశంలోని అసంఘటిత రంగంలోని కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని తీసుకొచ్చింది. అదే ఈ-శ్రమ్ కార్డు. కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ పథకం ద్వారా అసంఘటిత రంగానికి చెందిన కార్మికులు (రైతులు, గృహ నిర్మాణ, అడ్డా కూలీలు) ఉచితంగా రూ. 2 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నారు. 60 సంవత్సరాలు నిండిన తర్వాత నెలకి రూ. 3000 పెన్షన్ సైతం అందిస్తారు. పిల్లల విద్యా, వివాహానికి ఆర్థిక సాయం అందిస్తారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ఉచిత హెల్త్ కేర్ వంటి సౌకర్యాలు ఈ-శ్రమ్ కార్డు ద్వారా అందిస్తోంది కేంద్రం.దేశ వ్యాప్తంగా అసంఘటిత రంగంలోని కార్మికుల సెంట్రలైజ్డ్ డేటా బేస్ రూపొందించేందుకు ఈ-శ్రమ్ పోర్టల్ ప్రారంభించింది కేంద్రం. అర్హత కలిగిన లబ్ధిదారుల్ని గుర్తించి, వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చేయడమే ఈ పోర్టల్ ముఖ్య ఉద్దేశం. ఉచిత ప్రయోజనాలు పొందేందుకు కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో తమ ఆధార్ నంబర్ లింక్ చేయాలి. ఇప్పటికే దేశవ్యాప్తంగా 30.42 కోట్లకు పైగా అసంఘటిత రంగంలోని కార్మికులు రిజిస్టర్ చేసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.ఈ-శ్రమ్ పోర్టల్‌లో అత్యధికంగా ఉత్తర్ ప్రదేశ్ నుంచి 8.38 కోట్ల మంది రిజిస్టర్ చేసుకోగా.. బీహార్ నుంచి 2.98 కోట్ల మంది పేరు నమోదు చేసుకున్నారు. ఆ తర్వాత పశ్చిమ బెంగాల్ నుంచి 2.64 కోట్ల మంది, మధ్యప్రదేశ్ నుంచి 1.87 కోట్ల మంది, మహారాష్ట్ర నుంచి 1.77 కోట్ల మంది తమ పేరు నమోదు చేసుకున్నారు.

### ఈ-శ్రమ్ కార్డు ప్రయోజనాలు..


ఈ-శ్రమ్ కార్డు పొందిన కార్మికులు ఒకవేళ ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ. 2 లక్షలు బీమా సొమ్ము ఇస్తారు. ఇది పూర్తిగా ఉచితంగా ఉంటుంది. శాశ్వత వైకల్యానికి రూ. 1 లక్ష కవరేజ్ ఉంటుంది. అర్హత కలిగిన కార్మికులు పీఎం శ్రమ్ యోగి మాన్‌ధన్ పింఛన్ పథకం (%ూమీశ్‌వీ%) కింద నెలకి రూ. 3000 పెన్షన్ ఇస్తారు. అర్హత గల కార్మికులు పీఎం ఆవాస్ యోజన పథకం కింద పక్కా ఇంటిని నిర్మించుకునేందుకు రూ. 1.2 లక్షల ఆర్థిక స్థాయి ఇస్తారు. ఇది తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు. కార్మికుల పిల్లల విద్యా, వివాహానికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం వస్తుంది.అర్హత కలిగిన వారికి పీఎం కౌశల్ వికాస్ యోజన ద్వారా నైపుణ్య శిక్షణ అందించి, నెలకి రూ. 8000 వరకు స్టైఫండ్ అందిస్తారు. అర్హత ఉన్న కార్మికులకు ఆయుష్మాన్ భారత్ పథకం కింద రూ.5 లక్షల వరకు ఉచితంగా వైద్య సహాయం లభిస్తుంది. ఈ-శ్రమ్ కార్డు కోసం పేరు నమోదు చేసుకోవాలనుకునే వారి వయస్సు 18 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉండాలి. అసంఘటిత రంగానికి చెందినవారై ఉండాలి. అంటే పీఎఫ్, %జుూ×జ% ప్రయోజనాలు పొందేవారు అనర్హులు. ఇక ఈ-శ్రమ్ కార్డు కోసం నమోదు చేసుకోవాలనుకునే వారు ఈ-శ్రమ్ అధికారిక వెబ్ సైట్ %ష్ట్రజూం://వంష్ట్రతీఖఎ.స్త్రశీజ.ఱఅ/ఱఅఅవఞఝఱఅ% లేదా ఉమాంగ్ యాప్ ద్వారా రిజిస్టర్ అవ్వవచ్చు.

## కళ్లు చెదిరే ఆఫర్ తెచ్చిన ఐటీ కంపెనీ.. మంచి ఛాన్స్.. మే 8వ తేదీ వరకే ఛాన్స్!

ప్రముఖ ఐటీ కంపెనీ ఒరాకిల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సాఫ్ట్ వేర్ లిమిటెడ్ కళ్లు చెదిరే ఆఫర్ తెచ్చింది. కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ 2025 ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికానికి గానూ ఒక్కో ఈక్విటీ షేరుకి ఏకంగా రూ. 265 డివిడెండ్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. ఇందుకు సంబంధించిన రికార్డ్ తేదీని మే 8, 2025 గా నిర్ణయించారు. ఆ వివరాలు తెలుసుకుందాం.ఐటీ సెక్టార్, మిడ్ క్యాప్ కేటగిరి కంపెనీ ఒరాకిల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సాఫ్ట్ వేర్ లిమిటెడ్ కళ్లు చెదిరే ఆఫర్ తెచ్చింది. సంస్థ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఇటీవలే సమావేశమై తమ షేర్ హోల్డర్లకు అదిరే శుభవార్త అందించారు. భారీ డివిడెండ్ ప్రకటించారు. 2025 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికానికి గానూ ఈ డివిడెండ్ ప్రకటించారు. ఈ డివిడెండ్ రికార్డు తేదీని మే 8గా కంపెనీ నిర్ణయించింది. అంటే ఆలోపు ఈ కంపెనీ షేర్లు కొన్న వారికి డివిడెండ్ వస్తుంది. మరోవైపు గత ఏడాది కాలంలో ఈ కంపెనీ షేరు 11 శాతం లాభాన్ని అందించింది. డివిడెండ్, స్టాక్ పని తీరు గురించి తెలుసుకుందాం.కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. ఏప్రిల్ 25వ తేదీన జరిగిన కంపెనీ బోర్డు సమావేశంలో 2025 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికి గాను రూ. 5 ఫేస్ వ్యాల్యూ ఉన్న ఒక్కో ఈక్విటీ షేరుకి రూ. 265 మధ్యంతర డివిడెండ్ ఇచ్చేందుకు ఆమోదం లభించింది. ఈ డివిడెండ్ సంబంధించిన రికార్డు తేదీని మే 8, 2025గా కంపెనీ డైరెక్టర్ల బోర్డు నిర్ణయించింది. అర్హులైన వాటాదారుల ఖాతాల్లో ఈ డివిడెండ్ మే 17, 2025 రోజున చెల్లించనున్నట్లు కంపెనీ తెలిపింది.ఒరాకిల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సాఫ్ట్ వేర్ లిమిటెడ్ మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం ఆర్థిక ఫలితాలను ఇటీవలే ప్రకటించింది. మార్చి త్రైమాసికంలో కంపెనీ నికర లాభం ఇయర్ ఆన్ ఇయర్ ప్రాతిపదికన రూ. 1835.50 కోట్లుగా నమోదు చేసింది. అంతకు ముందు ఏడాది ఇదే త్రైమాసికంలోని లాభం రూ. 479.24 కోట్లతో పోలిస్తే ఏకంగా 283 శాతం పెరిగింది. డిసెంబర్ 31తో ముగిసిన మూడవ త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ 6.35 శాతం లాభాపడి రూ. 1289.50 కోట్లకు చేరింది.ఒరాకిల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సాఫ్ట్ వేర్ షేరుకి బై రేటింగ్ ఇచ్చింది ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ కంపెనీ ఛాయిస్ బ్రోకింగ్. ఈ కంపెనీ షేరుకి రూ. 9600 కొత్త టార్గెట్ ప్రైజ్ ఇచ్చింది. అయితే రూ. 8200 వద్ద స్టాప్ లాస్ సూచించింది. స్టాక్ మార్కెట్ చివరి ట్రేడింగ్ సెషన్ గమనిస్తే.. ఒరాకిల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సాఫ్ట్ వేర్ షేరు ధర 0.26 శాతం నష్టంతో రూ. 8699 వద్ద స్థిరపడింది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 13,220, కనిష్ఠ ధర రూ. 7022.55 వద్ద ఉన్నాయి. గత వారం రోజుల్లో ఈ షేరు 1 శాతం లాభాన్ని ఇవ్వగా.. గత నెల రోజుల్లో 16 శాతం పెరిగింది. గత ఆరు నెలల్లో 20 శాతం నష్టపోయింది. గత ఏడాదిలో 11 శాతం లాభాన్ని ఇవ్వగా.. గత ఐదేళ్లలో 255 శాతం లాభాన్ని అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 75,540 కోట్ల వద్ద ఉంది.



## ఇప్పుడు హైదరాబాద్ లో ఏ ప్రాంతంలో.. ఇల్లు, భూమి కొంటే బెటర్? నిపుణుల సూచనలివే!




ఇప్పుడు హైదరాబాద్ నగరంలో ఏ ఏరియాలో రియల్ ఎస్టేట్ పెట్టుబడులు పెట్టాలి? ఇళ్లు, భూములు కొంటే భవిష్యత్తులో మంచి రాబడులు ఉంటాయా? ప్రస్తుతం సిటీ స్థిరాస్తి మార్కెట్ ఎలా ఉంది? అనే వివరాలపై మార్కెట్ నిపుణుల సూచనలు ఈ కథనం ద్వారా తెలుసుకుందాం. హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తోంది. ఇక్కడ సొంతిల్లు ఉండాలని భావించే వారి సంఖ్య పెరుగుతోంది. అలాగే స్థిరాస్తి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నారు. అయితే ప్రస్తుతం మార్కెట్ స్తబ్దుగా కొనసాగుతోంది. దీంతో చాలా మంది పెట్టుబడిదారుల్లో పలు సందేహాలు తలెత్తుతున్నాయి. నగర రియల్ ఎస్టేట్ మార్కెట్ పై హైడ్రా ప్రభావం ఇంకా ఉందా? రాబోయే రోజుల్లో మార్కెట్ ఎలా ఉండనుంది? నగరంలోని ఏ ప్రాంతంలో ఇళ్లు, భూములు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో మంచి రాబడులు అందుకోవచ్చు? అని అడుగుతున్నారు. అయితే, కొనుగోలు చేసేందుకు ఇదే సరైన సమయమని, ఈ అవకాశాన్ని చేజార్చుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు.స్థిరాస్తి రంగంలో హెచ్చుతగ్గులు ఉంటయి. కొన్నిసార్లు మార్కెట్ పడిపోయినా మరికొన్నిసార్లు 20-30 శాతం వరకు రాబడులు వస్తుంటాయి. కొండాపూర్‌లో 2004లో గజం ధర రూ.2 వేలుగా ఉంటే ఇప్పుడు అది రూ. 1లక్షకు చేరువైంది. కరోనా సమయంలో మార్కెట్ తగ్గినా ఆ తర్వాత వేగంగా కోలుకుంది. అప్పుడు కొనుగోలు చేసిన వారికి ఆ తర్వాత భారీ లాభాలు వచ్చాయి. అందుకే ఇప్పటికే ధరలు పెరిగిన చోట కాకుండా భవిష్యత్తు వృద్ధి ఉండే ప్రాంతాలను ఎంచుకోవాలంటున్నారూ మార్కెట్ నిపుణులు. సరైన చోట, సరైన డెవలప్‌ను ఎంచుకుని పెట్టుబడి పెట్టాలని, సంస్థ ట్రాక్ రికార్డ్ చూసి, అన్ని అనుమతులు వచ్చ ప్రాజెక్టుల్లోనే కొనాలంటున్నారు.హైడ్రాతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పై సానుకూల ప్రభావమే ఉందని, అక్రమ నిర్మాణాలను చేపట్టే వారికే ఇబ్బంది తప్ప మిగితా వారికి కాదంటున్నారు రియాల్టీ నిపుణులు. రీజనల్ రింగ్ రోడ్డు, మూసీ సుందరీకరణ, ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్‌లో ఇన్‌ఫ్రా కోసం బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించడం నగరాభివృద్ధికి దోహదపడుతుందంటున్నారు. బెంగళూరు వంటి నగరాల నుంచి హైదరాబాద్ వైపు గ్లోబల్ కేపబుల్ సెంటర్లు చూస్తున్నాయి. ఇక్కడ అద్దెలు తక్కువగా ఉన్నాయి. ఇవన్నీ నగరానికి కలిసి వస్తాయని, ఇప్పుడు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో ధరలు పెరిగే అవకాశం ఉందని, దీంతో లాభాలు అందుకోవచ్చని సూచిస్తున్నారు. ఈ సమయంలో కొనకపోతే అవకాశం చేర్చుకున్నట్లేనంటున్నారు.

### ఈ ప్రాంతాల్లో కొంటే బెటర్..

పశ్చిమ హైదరాబాద్‌లో రద్దీ భారీగా పెరిగింది. అలాగే తూర్పు, పడమర, దక్షిణ ప్రాంతాల్లో భవిష్యత్తులో వృద్ధికి అవకాశాలు ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. రూ.20-30 లక్షల ధరల్లో ఇళ్లు, స్థలాలు సరసమైన రేట్లలో ఫ్లాట్లు కొనాలంటే ఈ ప్రాంతాల్లోనే సాధ్యమవుతుంది. కరీనంగర్ మార్గం, బెంగళూరు జాతీయ రహదారి, శ్రీశైలం, సాగర్ రోడ్డు, విజయవాడ నేషనల్ హైవే వంటి ప్రాంతాల్లో రానున్న రోజుల్లో మరింత ప్రగతి సాధించే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఆయా ప్రాంతాల్లో ధరలు తక్కువగా ఉన్నప్పుడు కొంటే రానున్న రోజుల్లో మంచి రాబడులు అందుకోవచ్చంటున్నారు.



# హైదరాబాద్‌లో నెలకు రూ. 2.8 కోట్ల అద్దె..
# రూ. 16.8 కోట్ల అడ్వాన్స్.. ఫేస్‌బుక్ అదిరిపోయే డీల్..!

దేశంలో రియల్ ఎస్టేట్ రంగం.. కొవిడ్ తర్వాత గతేడాది నుంచే భారీగా పుంజుకుంది. ఎక్కడ చూసినా భూములు, ఫ్లాట్లు, ఆఫీసుల ధరలు పెరిగినా డీల్స్ కూడా జరుగుతూనే ఉన్నాయి. ఇదే క్రమంలో హైదరాబాద్ కూడా టాప్ సిటీస్‌కు పోటీనిస్తుంది. ఇప్పుడు ఇక్కడ ఫేస్‌బుక్.. తన ఆఫీస్ స్పేస్ లీజింగ్ డీల్‌ను పునరుద్ధరించుకుంది. నెలకు రూ. 2.8 కోట్లు చెల్లించేలా ఒప్పందం జరిగింది. ప్రముఖ సోషల్ నెట్‌వర్కింగ్ దిగ్గజం ఫేస్‌బుక్ (ఇప్పుడు మాతృసంస్థ మెటా) కీలక ప్రకటన చేసింది. హైదరాబాద్ హైటెక్ సిటీ ప్రాంతంలో ఆఫీస్ స్పేస్ ఉండగా.. గడువు ముగుస్తున్న నేపథ్యంలో మరో ఐదేళ్లు పొడిగించుకుంది. మొత్తం ఇక్కడ ఒక కమర్షియల్ టవర్‌లో.. 3,67,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఫేస్‌బుక్ కార్యాలయం ఉంది. దీని కోసం కొత్తగా రెండు లీజింగ్ ఒప్పందాలు జరిగాయి. ఇందులో భాగంగా.. ఫేస్‌బుక్ ఇప్పుడు నెలకు రూ. 2.8 కోట్ల అద్దె చెల్లించేలా అగ్రిమెంట్ జరిగింది. ఇది మొత్తం ఐదేళ్ల కాలానికి గానూ రూ. 170 కోట్లుగా ఉండనుంది. 2026 జనవరి నుంచి ప్రతి ఏటా అద్దె 15 శాతం పెరుగుతుందని ఒప్పందంలో ఉంది. ఈ డీల్ పునరుద్ధరణలో భాగంగా.. ఫేస్‌బుక్ దాదాపు 6 నెలల అద్దెకు సమానమైన రూ. 16.8 కోట్లు సెక్యూరిటీ డిపాజిట్ (అడ్వాన్స్) కింద చెల్లించింది. %=ఫ్గీ%, రియాల్టీ డెవలపర్ మై హోం గ్రూప్ జాయింట్ వెంచర్ అయిన స్కై వ్యూ కమర్షియల్ కాంప్లెక్స్‌లో ఈ ఫేస్‌బుక్ కార్యాలయ స్థలం ఉంది. రెండు వేర్వేరు డీల్స్‌లో భాగంగా ఒకటి ఏప్రిల్‌లోనే ముగిసిపోయింది. మరొకటి ఈ నెల ప్రారంభంలో ఖరారైంది. ఈ మేరకు సదరు డాక్యుమెంట్స్‌ను.. ప్రముఖ రియాల్టీ డేటా అనలిటిక్స్ సంస్థ ప్రాప్‌స్టాక్ చూయించింది. పెద్ద పెద్ద కంపెనీలు హైదరాబాద్‌లో ఆఫీసుల్ని తెరుస్తున్న వేళ.. ఫేస్‌బుక్ తన ఆఫీస్ స్పేస్ లీజింగ్ గడువును పొడిగించుకోవడం విశేషం. రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు కూడా హైదరాబాద్ నగరంలో ఫుల్ డిమాండ్ ఉంది. ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలు కూడా ఇటీవల ఇక్కడ తమ శాఖల్ని ఓపెన్ చేస్తున్నాయని చెప్పొచ్చు. హైదరాబాద్ ఇటీవలి కాలంలో ఐటీ హబ్‌గా బెంగళూరుకు గట్టి పోటీనిస్తుంది. ఇక్కడ హైటెక్ సిటీ, గచ్చిబౌలి వంటి ప్రాంతాలు ఐటీ, ఆర్థిక సేవలకు నెలవు. ఆఫీస్ స్పేస్ కూడా.. సాధారణంగా హైటెక్ సిటీలో సగటున అద్దెలు 2023లో నెలకు రూ. 27,500 గా ఉండగా.. 2019లో ఇది రూ. 23 వేలుగా ఉండేది. ఇలా క్రమంగా పెరుగుకుంటూ వస్తుందన్నమాట. అనరాక్ డేటా ప్రకారం.. కొండాపూర్‌లో 2019-23 మధ్యలో అద్దెలు 19 శాతం పెరిగాయి. గచ్చిబౌలిలో 20 శాతం పెరిగాయి. ఇక ఈ ఏడాది ఆగస్టులోనే ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ కూడా హైదరాబాద్‌లోని తన ఆఫీస్ స్పేస్ డీల్ పునరుద్ధరణ చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక్కడ నెలకు రూ. 2 కోట్ల రెంట్ చెల్లించేలా డీల్ కుదిరింది

## ఈ 2024లో నిండా ముంచిన మ్యూచువల్ ఫండ్స్ ఇవే..
# ఏకంగా 20 శాతం మేర నష్టాలు!




హైరిటర్న్స్ పొందవచ్చనే రిస్క్ తీసుకుని చాలా మంది మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెడుతుంటారు. అయితే, ఈ 2024 ఏడాది ఓసారి పరిశీలిస్తే కొన్ని మ్యూచువల్ ఫండ్ స్కీమ్స్ ఇన్వెస్టర్లను నిండా ముంచేశాయి. ఈ ఏడాది ఏకంగా 20 శాతానికిపైగా నష్టాలను మిగిల్చాయి. మరి ఆ స్కీమ్స్ గురించి ఇప్పుడే మనం తెలుసుకుందాం .ఇటీవలి కాలంలో చాలా రకాల మ్యూచువల్ ఫండ్స్ స్కీమ్స్ హైటర్న్స్ అందించాయి. దీంతో ప్రతి నెల వేల కోట్ల రూపాయలు మ్యూచువల్ ఫండ్లలోకి వస్తున్నాయి. అయితే, ప్రతి స్కీమ్ హైరిటర్న్స్ ఇస్తాయని నమ్మితే నష్టపోవాల్సి వస్తుంది. కొన్ని పథకాలు నెగెటివ్ రిటర్న్స్ సైతం అందించాయి. ఈ ఏడాది 2024లో ఇన్వెస్టర్లను కొన్ని ఫండ్స్ నిండా ముంచేశాయి. నష్టాలు మిగిల్చాయి. 2024లో మొత్తం 425 మ్యూచువల్ ఫండ్స్ స్కీమ్స్ అందుబాటులో ఉండగా అందులో 34 స్కీమ్స్ నెగెటివ్ రిటర్నులు అందించాయి. సగటున 20 శాతం మేర పెట్టుబడులు నష్టపోవాల్సి వచ్చింది. కొన్ని పాపులర్ ఫండ్స్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. 2024లో అత్యధికంగా నష్టపోయిన ఈక్విటీ స్కీమ్‌గా క్వాంట్ పీఎస్యూ ఫండ్ నిలిచింది. సిప్ ద్వారా నెల నెలా పెట్టుబడి పెట్టిన వారికి 20.28 శాతం మేర నష్టాలు వచ్చాయి. జనవరి 1, 2024 నుంచి ఈ స్కీమ్ లో నెలకు రూ.10 వేలతో ఎస్ఐపీ ప్రారంభిస్తే ఇప్పుడు ఆ విలువ రూ. 90,763 మాత్రమే. ఆ తర్వాత క్వాంట్ ఈఎల్ఎస్ ట్యాక్స్ సేవర్ ఫండ్ 11.88 శాతం నష్టపోయింది. ఈ ఫండ్‌లో రూ. 10 వేల పెట్టుబడి రూ. 1,12,469గా ఉంటుంది. ఆ తర్వాత ఆదిత్య బిర్లా ఎస్ఎల్ పీఎస్యూ ఈక్విటీ ఫండ్ 11.13 శాతం మేర నష్టపోయింది. జనవరి 1, 2024 నుంచి నెలకు రూ. 10 వేల జమ చేస్తూ వచ్చినట్లయితే ఆ విలువ ఇప్పుడు రూ. 1,12,955 మాత్రంగానే ఉండేది.

క్వాంట్ కన్సంప్షన్ ఫండ్ 2024లో ఇప్పటి వరకు 9.66 శాతం నష్టాలు మిగిల్చింది.

క్వాంట్ క్వాంటమెంటల్ ఫండ్ 9.61 శాతం మేర నెగెటివ్ రిటర్న్స్ ఇచ్చింది.

క్వాంట్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ 8.36 శాతం మేర నష్టపోయింది.

క్వాంట్ బీఎఫ్ఎస్ఐ ఫండ్ 7.72 శాతం మేర నష్టాలు మిగిల్చింది.

క్వాంట్ యాక్టివ్ ఫండ్ ఈ ఏడాదిలో 7.43 శాతం నష్టపోయింది.

క్వాంట్ ఫోకస్డ్ ఫండ్ 6.39 శాతం మేర తగ్గింది.

క్వాంట్ మిడ్ క్యాప్ ఫండ్ 5.44 శాతం పడిపోయింది.

క్వాంట్ లార్జ్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్ 4.54 శాతం మేర తగ్గింది.

యూటీఐ ట్రాన్స్ పోర్టేషన్ లాజిస్టిక్స్ ఫండ్ 4.05 శాతం నష్టపోయింది.

క్వాంట్ లార్జ్ క్యాప్ ఫండ్ 3.74 శాతం నష్టాలు మిగిల్చింది.

క్వాంట్ మొమెంటం ఫండ్ 3.35 శాతం నష్టపోయింది.

ఎస్బీఐ ఈక్విటీ మినిమం వేరియన్స్ ఫండ్ 3.06 శాతం నష్టాలు ఇచ్చింది.

హెచ్డీఎఫ్సీ ఎంఎన్‌ఎసీ ఫండ్ 1.51 శాతం మేర పడిపోయింది.

టౌరస్ మిడ్ క్యాప్ ఫండ్ 1.45 శాతం నష్టాలు ఇచ్చింది.

ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ పీఎస్యూ ఈక్విటీ ఫండ్ 0.86 శాతం మేర పడిపోయింది.

ఎస్బీఐ పీఎస్యూ ఫండ్ 0.67 శాతం తగ్గింది


క్వాంట్ బిజినెస్ సైకిల్ ఫండ్ 0.66 శాతం నష్టాలు ఇచ్చింది.

## ఆ ఎస్‌బీఐ స్కీమ్ కొత్త సబ్‌స్క్రిప్షన్లు బంద్..
# డిసెంబర్ 27 నుంచే అమలు.. కారణమిదే!




మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి అలర్ట్. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్‌కి చెందిన ఆ స్కీమ్‌లో కొత్తగా చేరేందుకు అవకాశం లేదు. ఇంటర్నేషనల్ ఫండ్ కొత్త సబ్‌స్క్రిప్షన్లు నిలిపివేసినట్లు ఎస్‌బీఐ ప్రకటించింది. అందుకు గల కారణాలను వెల్లడించింది. ఆ వివరాలు తెలుసుకుందాం. ఇటీవలి కాలంలో ఈక్విటీల్లో పెట్టుబడులు పెడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రతి నెలా కోట్లాది రూపాయలు మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లో ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఈక్విటీల్లోనూ కొన్ని స్కీమ్స్‌కు మంచి ఆదరణ ఉంటుంది. వాటిల్లో ఇన్వెస్ట్ చేసేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతుంటారు. అలాంటి వాటిల్లో ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్‌కు సంబంధించిన పలు స్కీమ్స్ ఉన్నాయని చెప్పవచ్చు. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్ నుంచి ఇంటర్నేషనల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి అలర్ట్. తమ ఏఎంసీ నుంచి వచ్చిన ఇంటర్నేషనల్ ఫండ్స్‌లోని ఓ ఫండ్ కొత్త సబ్‌స్క్రిప్షన్లు నిలిపివేస్తున్నట్లు ఎస్‌బీఐ ప్రకటించింది. అంటే ఇకపై ఆ ఫండ్‌లో కొత్తగా ఇన్వెస్ట్ చేసేందుకు ఉండదు. ఇప్పటికే సబ్‌స్క్రైబ్ చేసుకున్న వారికి మాత్రమే ఫండ్ నిర్వహణ ఉంటుంది. అదే ఎస్‌బీఐ ఇంటర్నేషనల్ యాక్సెస్ యూఎస్ ఈక్విటీ ఫండ్ ఆఫ్ ఫండ్. ఈ ఫండ్‌లో కొత్త సబ్‌స్క్రిప్షన్లు ఆగిపోయాయి. అందుకు ప్రధాన కారణం ఉంది. ఇప్పటికే ఈ పథకంలో పరిమితి మేర పెట్టుబడులు వచ్చేశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విధించిన ఓవర్సీస్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిట్ దాటకూడదనే ఉద్దేశంతోనే కొత్త సబ్‌స్క్రిప్షన్లు ఆపేసినట్లు ఎస్‌బీఐ తెలిపింది. ఈ మేరకు తమ యూనిట్ హోల్డర్లకు నోటీసు ద్వారా ఈ విషయాన్ని తెలియజేసినట్లు ఎస్‌బీఐ ఫండ్ హౌస్ తెలిపింది. డిసెంబర్ 27, 2024 నుంచే కొత్త నిబంధనలు అమలులోకి వస్తాయని తెలిపింది. లంప్‌సమ్ పెట్టుబడుల ద్వారా సబ్‌స్క్రిప్షన్లు (అదనపు కొనుగోళ్లు, స్విచ్ ఇన్స్ సహా), ఐడీసీడబ్ల్యూ బదిలీ కోసం సిప్, ఎస్‌టీపీ ద్వారా కొత్త సబ్‌స్క్రిప్షన్లు నిలిపివేయబడతాయని నోటీసులో పేర్కొంది. డిసెంబర్ 26వ తేదీ కట్ ఆఫ్ టైమ్ తర్వాతనే ఈ ఆంక్షలు అమలులోకి వచ్చేస్తాయని గుర్తు చేసింది. %ూఞూ, ూఞూ, ×ఱజఔ% బదిలీ వంటి ప్రస్తుత సిస్టమాటిక్ రిజిస్ట్రేషన్లు తదుపరి నోటీసు వచ్చే వరకు పథకం కింద కొనసాగుతాయని పేర్కొంది. అలాగే స్కీమ్ పరిధిలో జరిగే బదిలీలు కొత్త రూల్స్ వర్తించవని తెలిపింది. అలాగే ఇతర షరతులు, నిబంధనలు ఏమీ మారవని స్పష్టం చేసింది.

## పొరపాటున రాంగ్ నంబర్‌కు యూపీఐ పేమెంట్ చేశారా? నో టెన్షన్.. 48 గంటల్లోనే ఇలా!




ప్రస్తుత డిజిటల్ యుగంలో క్యాష్ ట్రాన్సాక్షన్స్ ఎక్కువగా ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. ఇందులో యూపీఐ ఒక విప్లవం సృష్టించిందని చెప్పొచ్చు. అయితే పేమెంట్స్ చేసే సమయంలో మనం పొరపాటున ఎప్పుడైనా రాంగ్ నంబర్‌కు డబ్బులు పంపించే ప్రమాదం ఉండొచ్చు. ఎప్పుడైనా గతంలో అయినా చేసుండొచ్చు. ఇలాంటప్పుడు ఈ డబ్బుల్ని తిరిగి పొందేందుకు కూడా వెసులుబాట్లు ఉన్నాయి. అవేంటో చూద్దాం. మనకు ఈ యుగంలో లావాదేవీలు అంటే వెంటనే గుర్తొచ్చేది యూపీఐ పేమెంట్ సదుపాయం. డిజిటల్ ట్రాన్సాక్షన్స్‌కు సంబంధించి ఇదొక విప్లవం తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఇప్పుడంతా యూపీఐ ట్రాన్సాక్షన్స్‌దే హవా. యూపీఐ ట్రాన్సాక్షన్స్.. ఎక్కువగా గూగుల్ పే, ఫోన్ పే, అమెజాన్ పే, పేటీఎం, %దీఎ×వీ% వంటి యాప్స్ వేదికగా జరుగుతున్నాయి. ఇక్కడ యూపీఐ ఐడీ, మొబైల్ నంబర్, క్యూఆర్ కోడ్ స్కాన్.. ఇలా దేనితో అయినా పేమెంట్స్ చేసే సదుపాయం ఉండటంతో ఎక్కువ మంది దీనిపైపు మొగ్గు చూపుతున్నారని చెప్పొచ్చు. ఈ క్రమంలోనే కొన్ని సార్లు పొరపాటున రాంగ్ నంబర్ ఎంటర్ చేసే ప్రమాదం ఉంది. అలా వేరే నంబర్‌కు డబ్బులు పంపుతుంటాం. మళ్లీ ఆ డబ్బును ఎలా రాబట్టాలో తెలియక తికమకపడిపోతుంటాం. అయితే ఆ డబ్బు తిరిగి పొందేందుకు కొన్ని మార్గాలుంటాయి. ట్రాన్సాక్షన్స్‌కు సంబంధించి.. పూర్తి వివరాల్ని భద్రపరుచుకోవాలి. యూపీఐ ఐడీ, లావాదేవీ ఐడీ, ట్రాన్సాక్షన్ చేసిన తేదీ, అమౌంట్ వివరాల్ని జాగ్రత్త పర్చుకోవాలి. ఇంకా యాప్ నుంచి డబ్బు పంపించిన డీటెయిల్స్ స్క్రీన్ షాట్ తీసుకోవడం మంచిది. మీరు ఏ యాప్ నుంచి పేమెంట్ చేశారో.. దాని కస్టమర్ కేర్‌ను సంప్రదించి వెంటనే విషయం తెలియజేయండి. ఏ యాప్ అయినా.. వినియోగదారుల సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థ నిర్వహిస్తుంది. వారికి సాక్ష్యాలు చూపిస్తే.. రీఫండ్ ప్రాసెస్ గురించి మీకు సమాచారం ఇస్తారు. అప్పుడు యూపీఐ యాప్ కస్టమర్ సర్వీస్ నుంచి మీకు సరైన సాయం అందకుంటే.. పోర్టల్‌లో నేరుగా కంప్లైంట్ చేయొచ్చు. అధికారిక వెబ్‌సైట్లోకి వెళ్లి.. ఎడమవైపు కనిపించే యూపీఐ సెక్షన్లో డిస్ప్యూట్ రిడ్రెసల్ మెకానిజం ఆప్షన్ ఎంచుకోవాలి. తర్వాత కనిపించే.. కంప్లైంట్ సెక్షన్లో మీ ట్రాన్సాక్షన్స్‌కు సంబంధించిన వివరాలు ఎంటర్ చేయగానే ఫిర్యాదును స్వీకరిస్తుంది. అప్పుడు మీ డబ్బు తిరిగి రప్పించేందుకు వీళ్లు సాయం చేస్తారు. ట్రాన్సాక్షన్‌కు సంబంధించిన విషయాన్ని మీ బ్యాంకులో తెలియజేసి సాయం కోరవచ్చు. బ్యాంకు అడిగే అన్ని డీటెయిల్స్, డాక్యుమెంట్స్ అందించగానే రీఫండ్ కోసం ఛార్జ్ బ్యాక్ ప్రక్రియ మొదలుపెడతారు.

## మీ మెయిల్‌కే కొత్త 'పాన్ కార్డ్'..
## డౌన్‌లోడ్ చేసుకుంటున్నారా? ఒక్కక్షణం ఇది చదవండి!




కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పాన్ 2.0 ప్రాజెక్ట్ ప్రకటించింది. ఇందులో భాగంగా క్యూఆర్ కోడ్ పాన్ కార్డులు జారీ చేస్తోంది. ఈ క్రమంలో మెయిల్‌కో ఇ-పాన్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోండి అంటూ లింకులు వస్తున్నాయి. మరి మీకూ వచ్చిందా? ఆ లింకుల ద్వారా పాన్ కార్డు డౌన్‌లోడ్ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారా? అయితే, ఈ కథనం చదివి ఆ తర్వాత నిర్ణయం తీసుకోండి. కేంద్ర ప్రభుత్వం ట్యాక్స్ పేయర్లకు సేవలను మరింత సులక్షతరం చేసేందుకు పాన్ 2.0 ప్రాజెక్ట్ ప్రకటించింది. క్యూఆర్ కోడ్ ఉండే పాన్ కార్డులను జారీ చేస్తోంది. భౌతిక కార్డులతో పాటు డిజిటల్ రూపంలోనూ పాన్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ క్రమంలోనే పాత పాన్ కార్డులు రద్దు అవుతాయా? కొత్త వాటి కోసం దరఖాస్తు చేసుకోవాలా? లేదా? పాత కార్డులు ఉన్న వారికి కొత్త కార్డులు నేరుగా ఇస్తారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ అయోమయ పరిస్థితులను అదునుగా తీసుకుంటున్న సైబర్ నేరగాళ్లు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. తాజాగా ఇ- పాన్ కార్డు డౌన్‌లోడ్ పేరిత కొత్త తరహా మోసానికి తెరలేపారు. మీ కొత్త పాన్ కార్డును సులభంగా డౌన్‌లోడ్ చేసుకోండంటూ ఇ-మెయిల్స్ పంపిస్తున్నారు. అందులో ఉన్న లింక్ క్లిక్ చేస్తే నేరుగా డౌన్‌లోడ్ అయిపోతుందని సూచిస్తున్నారు. ఎలాగు కేంద్రం క్యూఆర్ కోడ్ పాన్ కార్డులు అంటుంది కాబట్టి మనకు సైతం ప్రభుత్వమే పంపి ఉంటుందని భావించే అవకాశం ఉంది. దీంతో ఏం ఆలోచించకుండా లింకులు క్లిక్ చేస్తున్నారు. అయితే, ఆ లింకులు క్లిక్ చేస్తే మీ ఖాతా ఖాళీ కావండ ఖాయం. అలాంటి లింకులను క్లిక్ చేయొద్దని, అవన్నీ మోసపూరిత లింకులుగా ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పష్టం చేసింది. ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం పేరుతో ఈ ఇ-మెయిల్స్ వస్తుండడం, అందులో డౌన్‌లోడ్ ప్రాసెస్ స్టెప్ బై స్టెప్ చెప్తామని పేర్కొనడంతో చాలా మంది నమ్మి మోసపోతున్నారు. అలాంటి ఇ-మెయిల్స్ మీకూ వస్తే లింక్స్ క్లిక్ చేయొద్దు. ఆదాయపు పన్ను విభాగం పేరుతో మీ దగ్గరి నుంచి యూజర్ నేమ్స్, పాస్‌వర్డ్స్ దొంగలించి ఖాతా ఖాళీ చేసే అవకాశం ఉంటుంది. పిన్, పాస్వర్డ్స్ వంటివి వ్యక్తిగత ఇ-మెయిల్స్ ద్వారా ఇవ్వాలని ఆదాయపు పన్ను విభాగం ఎప్పుడూ కోరదు. ఇలాంటి ఇ-మెయిల్స్ వచ్చినప్పుడు ఎలా జాగ్రత్తపడాలే ఐటీ శాఖ సైతం పలు సూచనలు చేసింది. ఫిషింగ్ ఇ-మెయిల్స్ వస్తే వాటికి స్పందించవద్దని సూచించింది. అందులోని ఉండే లింకులను ఎట్టిపరిస్థితుల్లో క్లిక్ చేయవద్దని కోరింది. పొరపాటున చేసినా మీ వ్యక్తిగత సమాచారం ఎంటర్ చేయొద్దని సూచించింది. ఇ-మెలియ్స్, కాల్స్, ఎస్ఎంఎస్ ఇలా ఏ విషయానికి స్పందించవద్దని, ఆర్థిక, వ్యక్తిగత విషయాల వంటి సమాచారం పంచుకోవద్దని హెచ్చరించంది.




## మధ్య తరగతికి బిగ్ రిలీఫ్..
# రూ.15 లక్షల వరకు పన్ను తగ్గింపు..!

మధ్య తరగతి ప్రజలకు బిగ్ రిలీఫ్ అందించే ఆలోచనలో ఉంది కేంద్రం. ఆదాయపు పన్ను భారాన్ని తగ్గించాలనే చూస్తోంది. రూ.15 లక్షల వరకు ఆదాయం గల వారికి పన్ను రేట్లను తగ్గించాలనే ఆలోచన చేస్తున్నట్లు ఓ నివేదిక తెలిపింది. వినియోగాన్ని పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకోవచ్చని పేర్కొంది. ఆ వివరాలు తెలుసుకుందాం. 2025, ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశ పెట్టబోయే వార్షిక బడ్జెట్‌లో మధ్య తరగతి ప్రజలకు పన్ను భారం తగ్గించాలనే ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు ఓ నివేదిక వెల్లడించింది. పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పిస్తూ మధ్య తరగతి ప్రజలకు ఊరటనిచ్చేలా కీలక నిర్ణయాలు ఉండనున్నాయని పేర్కొంది. ఇందులో భాగంగా రూ.15 లక్షల వరకు వ్యక్తిగత ఆదాయం గల వారికి ఇన్‌కమ్ ట్యాక్స్ భారాన్ని తగ్గించాలని చూస్తున్నట్లు కేంద్రంలోని ఇద్దరు ఉన్నతాధికారులను ఉటంకిస్తూ రాయిటర్స్ ఓ కథనం ప్రచురించింది. అయితే, ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలన దశలోనే ఉన్నట్లు తెలిపింది. రూ. 3 లక్షల నుంచి రూ. 15 లక్షలలోపు ఆదాయం ఉన్న వారికి ప్రస్తుతం 5- 20 శాతం ఇన్‌కమ్ ట్యాక్స్ రేట్లు వర్తిస్తున్నాయి. ఒక వేళ ఈ పన్ను రేట్లను మరింత తగ్గిస్తే లక్షలాది మందికి భారం తగ్గనుంది. అయితే రూ.15 లక్షల వరకు పన్ను రేట్లలో ఎంత తగ్గిస్తారనే విషయంపై స్పష్టత లేదని రాయిటర్స్ పేర్కొంది. యూనియన్ బడ్జెట్ ప్రకటనలోనే ఈ అంశంపై పూర్తి క్లారిటీ రావచ్చని తెలిపింది. ఇక రూ.15 లక్షలు ఆపైన ఆదాయం గల ఉన్నత వర్గాలపై పన్ను 30 శాతంగా ఉంది. అది అలాగే కొనసాగించవచ్చని తెలుస్తోంది. ప్రస్తుత దేశ ఆర్థిక వృద్ధి మందగమనంలో పయనిస్తోంది. నగరాలు, పట్టణాల్లో వినియోగం తగ్గిపోయి ఆందోళన కలిగించే స్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో పన్నుల భారాన్ని తగ్గిస్తే ప్రజల చేతుల్లోకి ఎక్కువ డబ్బులు చేరి వినియోగానికి బూస్ట్ ఇచ్చినట్లు అవుతుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. పన్ను భారం తగ్గితే మధ్య తరగతి ప్రజల వినియోగం పెరగవచ్చని అంచనా. అయితే పన్ను రేట్ల తగ్గింపు అంశంపై ఆర్థిక శాఖ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. కొద్ది రోజుల క్రితం ప్రధాని మోదీతో సమావేశమైన ఆర్థిక వేత్తలు సైతం పన్ను రేట్లు తగ్గించాలని కోరినట్లు సమాచారం. పన్ను మినహాయింపులు సైతం మరింత ఎక్కువగా కల్పించాలని ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. దీనిపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో బడ్జెట్ వరకు వేచి చూడాల్సిందే. ప్రస్తుతం మన దేశంలో రెండు పన్ను విధానాలు ఉన్నాయి. పాత పన్ను విధానంలో వివిధ పెట్టుబడులు, ఖర్చులపై మినహాయింపులు పొందవచ్చు. ఇక 2020లో తెచ్చిన కొత్త పన్ను విధానంలో పన్ను రేట్లు తక్కువగా ఉన్నప్పటికీ ఎలాంటి పెట్టుబడులపై మినహాయింలు కల్పించలేదు. ఈ క్రమంలో కొత్త పన్ను విధానంలోనూ పన్ను మినహాయింపులు ఇవ్వాలని ట్యాక్స్ పేయర్లు కోరుతున్నారు. చాలా కాలంగా ఈ డిమాండ్ వినిపిస్తోంది.

పాత పన్ను విధానంలో పన్ను రేట్లు..

రూ. 2,50,000 వరకు ఆదాయంపై ఎలాంటి పన్ను లేదు. రూ. 2.5- 5 లక్షల వరకు 5 శాతం, రూ. 5- 10 లక్షల వరకు 20 శాతం, రూ. 10 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉంటే 30 శాతం ట్యాక్స్ చెల్లించాల్సి వస్తుంది. అయితే పాత పన్ను విధానంలో వివిధ పెట్టుబడులు, ఇన్సూరెన్స్ వంటివాటిపై మినహాయింపులు క్లెయిమ్ చేసుకోవచ్చు.

కొత్త పన్ను విధానంలో పన్ను రేట్లు

రూ. 3 లక్షల వరకు పన్ను ఉండదు. రూ. 3- 7 లక్షల వరకు 5 శాతం పన్ను పడుతుంది. రూ. 7- 10 లక్షల వరకు 10 శాతం, రూ. 10- 12 లక్షల వరకు 15 శాతం, రూ. 12- 15 లక్షల వరకు 20 శాతం, రూ. 15 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉన్నట్లయితే 30 శాతం పన్ను కట్టాల్సి ఉంటుంది. కొత్త విధానంలో పన్ను రేట్లు తక్కువగా ఉన్న నేపథ్యంలో మధ్యతరగతి వారు ఈ విధానాన్నే ఎంపిక చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఇందులోనూ ట్యాక్స్ మినహాయింపులు కల్పించాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి.






# ఫోటో దిగితే పెళ్లి చేసేస్తారా? పెళ్లి రూమర్లపై త్రిష అసహనం

త్రిష ఇప్పటికీ పెళ్లి చేసుకోకపోవడంతో ఎప్పటికప్పుడు ఆమె పెళ్లి గురించి సోషల్ మీడియాలో వార్తలొస్తూనే ఉంటుండగా, ఈ మధ్య ఆ వార్తలు మరీ ఎక్కువయ్యాయి.

హీరోయిన్ త్రిష కృష్ణన్ కు ఉన్న క్రేజ్ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. దాదాపు 20 ఏళ్లుగా సినీ ఇండస్ట్రీలో ఉన్న త్రిష ఇప్పటికీ యంగ్ హీరోయిన్లతో సమానంగా పోటీ పడి, విభిన్న పాత్రలతో ఆడియన్స్ ను అలరిస్తూ వస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ఇప్పటికీ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్న త్రిష నాలుగు పదుల వయసు దాటినా ఇంకా పెళ్లి చేసుకోలేదు. త్రిష పెళ్లిపై కొన్నాళ్లుగా రూమర్లు త్రిష ఇప్పటికీ పెళ్లి చేసుకోకపోవడంతో ఎప్పటికప్పుడు ఆమె పెళ్లి గురించి సోషల్ మీడియాలో వార్తలొస్తూనే ఉంటుండగా, ఈ మధ్య ఆ వార్తలు మరీ ఎక్కువయ్యాయి. త్రిష ఓ స్టార్ హీరోతో ప్రేమలో ఉందని, త్వరలోనే అతన్ని పెళ్లి చేసుకోబోతుందని అంతేకాకుండా త్రిష రాజకీయాల్లోకి కూడా వస్తుందని వార్తలొస్తున్న నేపథ్యంలో ఈ వార్తలపై త్రిష రియాక్ట్ అయ్యారు. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! ఇలాంటివి చూస్తుంటే అసహ్యంగా ఉంది తన పెళ్లి, రాజకీయ అరంగేట్రం గురించి వస్తున్న వార్తల్లో ఏ మాత్రం నిజం లేదని త్రిష క్లారిటీ ఇచ్చారు. ఫ్రెండ్స్ తో దిగిన ఫోటోలను వేరేలా భావించి, దానికి అవాస్తవ కథనాలను జోడించి ప్రచారం చేస్తున్నారని, నేను ఎవరితో ఫోటో దిగితే వారితో పెళ్లి జరిగినట్టేనా? ఇంకా ఎంతమందితో నా పెళ్లి చేస్తారంటూ అం గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? పెళ్లి వార్తలపై స్వయంగా త్రిష క్లారిటీ ఇవ్వడంతో ఇప్పటికైనా ఈ రూమర్లు ఆగుతాయేమో చూడాలి. ఇక అమ్మడి కెరీర్ విషయానికొస్తే త్రిష చాలా కాలం తర్వాత తెలుగు సినిమాలోకి రీఎంట్రీ ఇస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న విశ్వంభర మూవీలో త్రిష హీరోయిన్ గా నటిస్తున్నారు. సుమారు రూ.150 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సోషియో ఫాంటసీ మూవీ వచ్చే ఏడాది సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

RX 100', 'మహాసముద్రం' లాంటి ఇంటెన్స్, రా సినిమాలు తీయడంలో దర్శకుడు అజయ్ భూపతిది ప్రత్యేక శైలి.

100', 'మహాసముద్రం' లాంటి ఇంటెన్స్, రా సినిమాలు తీయడంలో దర్శకుడు అజయ్ భూపతిది ప్రత్యేక శైలి. ఆయన ఇప్పుడు తన నాలుగో సినిమా 4 కోసం ప్లాన్ సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్ట్ కొద్ది వారాల క్రితమే ప్రకటించినా, అసలు సస్పెన్స్ మాత్రం హీరో, హీరోయిన్ల గురించే నడిచింది. ఇప్పుడు ఆ సస్పెన్స్‌కు తెరదించుతూ, టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న ఇద్దరు క్రేజీ స్టార్ కిడ్స్‌ను మేకర్స్ అధికారికంగా పరిచయం చేశారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా నేషనల్ సెన్సేషన్ రషా థడానీని స్వాగతిస్తూ మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈమె 90ల నాటి స్టార్ హీరోయిన్ రవీనా టాండన్, ప్రముఖ నార్త్ ఇండియన్ డిస్ట్రిబ్యూటర్ అనిల్ థడానీల కుమార్తె. ఇప్పటికే 'ఆజాద్' అనే హిందీ చిత్రంతో ఎంట్రీ ఇచ్చిన రషా, ఉయ్ అమ్మా పాటతో సోషల్ మీడియాను షేక్ చేసింది. విడుదల చేసిన పోస్టర్‌లో రషా ఒక బైక్‌పై చాలా స్టైలిష్, రగ్డ్ లుక్‌లో కనిపించడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! ఇక ఈ సినిమాతో తెలుగు తెరకు పరిచయం అవుతున్న హీరోది కూడా ఇండస్ట్రీలో చాలా పెద్ద బ్యాక్‌గ్రౌండ్. సూపర్ స్టార్ కృష్ణ గారి మనవడు, దివంగత రమేష్ బాబు గారి కుమారుడు అయిన జయ కృష్ణ ఘట్టమనేని ఈ సినిమాతో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. ఇలా ఘట్టమనేని మూడో తరం వారసుడు, రవీనా టాండన్ కూతురు కలిసి నటిస్తుండటం ఈ ప్రాజెక్ట్‌కు అతిపెద్ద హైలైట్‌గా నిలిచింది. దర్శకుడు అజయ్ భూపతి ఈ చిత్రాన్ని తన మార్క్ స్టైల్‌లో ప్లాన్ చేశారు. ఇది ఒక ఇంటెన్స్ లవ్ స్టోరీ అని కొండల నడుమ చాలా సహజంగా సాగుతుందని చిత్ర బృందం తెలిపింది. ముఖ్యంగా, తన సినిమాల్లో హీరోయిన్ పాత్రలను చాలా బలంగా రాసుకునే అజయ్ భూపతి, ఈ సినిమాలో కూడా రషా థడానీ కోసం ఒక పవర్‌ఫుల్, ఇంటెన్స్ రోల్‌ను సిద్ధం చేశారని సమాచారం. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? ఈ భారీ డెబ్యూ ప్రాజెక్ట్‌కు టాలీవుడ్‌లోని ఇద్దరు దిగ్గజ నిర్మాతల అండ దొరికింది. లెజెండరీ ప్రొడ్యూసర్ సి. అశ్విని దత్ (వైజయంతీ మూవీస్) ఈ చిత్రాన్ని సమర్పిస్తుండగా, 'చందమామ కథలు' బ్యానర్‌పై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. ఈ కాంబినేషన్ చూస్తుంటే, ఇది డెబ్యూ సినిమా అయినా నిర్మాణ విలువలు ఏమాత్రం తగ్గకుండా భారీగా ఉండనున్నాయి. ఈ కొత్తతరం ప్రేమకథ రెగ్యులర్ షూటింగ్ ఈ నెలలోనే ప్రారంభం కానుంది. సినిమా అసలు టైటిల్‌ను, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు. ఇక స్టార్ కిడ్స్, స్టార్ డైరెక్టర్, స్టార్ ప్రొడ్యూసర్స్ కలయికలో వస్తున్న ఈ సినిమా రాబోయే అప్డేట్స్ తో ఎలాంటి హైప్ ని క్రియేట్ చేస్తుందో చూడాలి.

# నాగార్జున ఫ్యామిలీ మెంబెర్ డిజిటల్ అరెస్ట్.. కింగ్ షాకింగ్ కామెంట్స్!





పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. నేపథ్యంలో సినీపెద్దలు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్టార్ నటుడు, నిర్మాత అక్కినేని నాగార్జున మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అవును... పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ నిర్వాహకుడి వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ వెబ్ సైట్ వెనకున్న మాస్టర్ మైండ్ ఇమ్మడి రవి వద్ద ఉన్న హార్డ్ డిస్క్ లో సుమారు 21 వేల సినిమాలు ఉన్నాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించడం షాకింగ్ గా మారింది. అనంతరం అక్కినేని నాగార్జున మీడియాతో మాట్లాడారు. ప్రభాస్ కొత్త లుక్స్.. దేనికోసం? ఈ సందర్భంగా... ఐబొమ్మతో సినిమా పైరసీ అనేది కేవలం రూ.20 కోట్ల కోసం చేసిన పని కాదని.. దీని వెనుక అంతర్జాతీయ రాకెట్, అంతర్జాతీయ మోసం ఉందని తెలిపారు. అతని వద్ద 50 లక్షల మంది సబ్ స్క్రైబర్స్ ఉన్నారని సీపీ సజ్జనార్ తెలిపారని.. అంటే వారందరి పర్సనల్ డేటా పూర్తిగా వాళ్ల వద్ద ఉన్నట్లేనని అన్నారు. ఈ నేపథ్యంలో తన కుటుంబంలో జరిగిన షాకింగ్ విషయాన్ని పంచుకున్నారు. ఇందులో భాగంగా... సుమారు ఆరేడు నెలల క్రితం తన కుటుంబ సభ్యుల్లో ఒకరిని ఆల్ మోస్ట్ రెండు రోజులు డిజిటల్ అరెస్ట్ చేశారని నాగార్జున తెలిపారు. దీని వెనుకున్న వ్యవస్థ పక్కాగా పని చేస్తుందని.. ఇందులో తొలుత ట్రాప్ చేస్తారని, బలహీనతలు తెలుసుకుంటారని.. ఈ క్రమంలో క్రెడిట్ కార్డ్ వివరాలతో పాటు అన్ని వివరాలు సంపాదిస్తారని అన్నారు. పైరసీ లో సినిమాలు చూపించడం అనేది బిగ్ ట్రాప్ అని తెలిపారు. హనీ రోజ్ 'రాహేలు' ట్రైలర్.. చీకట్లో ఎరుపెక్కిన కళ్ళు వెతకాలి..! తన ఇంట్లో ఫ్యామిలీ మెంబర్ కీ ఈ సమస్య ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించినట్లు నాగార్జున తెలిపారు. దీంతో పోలీసులు లైన్ లోకి రాగానే.. డిజిటల్ అరెస్ట్ కు ప్రయత్నించినవాళ్లు వెంటనే మాయమైపోయారని అన్నారు. అయితే, తర్వాత వాళ్లను ట్రేస్ చేయడం కుదరలేదని.. వాళ్లు అంత పగడ్బందీగా ఉన్నారని నాగ్ వివరించారు. పైరసీ సినిమా వెబ్ సైట్ నిర్వాహకులు.. జనాలకు ఏదో ఉచితంగా సినిమాలు చూపించాలని కాదని, దీని వెనుక బిగ్ ప్లాన్ ఉంటుందని, ఇందులో భాగంగా వేల కోట్ల రూపాయలు సంపాదన లక్ష్యం ఉంటుందని, ఇమ్మడి రవి వద్ద దొరికిన రూ.3 కోట్లు వాళ్ల సంపాదనలో 'చిల్లర' అని నాగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఆంధ్ర కింగ్ తాలూకా.. రామ్ కాన్ఫిడెన్స్ ఏ లెవెల్లో ఉందంటే..



'ఇస్మార్ట్ శంకర్' తర్వాత రామ్ పోతినేని నుంచి వస్తున్న ప్రతీ సినిమాపై అంచనాలు భారీగానే పెరుగుతున్నాయి. ఎందుకంటే అతను ప్రతీ సినిమాతో కొత్త తరహా ఎంటర్టైన్మెంట్ ప్లాన్ చేస్తున్నాడు. అందుకే ఈసారి ఆంధ్రా కింగ్ తాలుకా సినిమాపై కూడా పాజిటివ్ వైబ్స్ క్రియేట్ అవుతున్నాయి. బడా హిట్స్ అందించిన మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో సినిమా కావడంతో, 'ఆంధ్ర కింగ్ తాలూకా'పై ట్రేడ్ వర్గాల్లో సైతం గట్టి బజ్ నడుస్తోంది. ఇది రొటీన్ మసాలా సినిమా కాదు, "బయోపిక్ ఆఫ్ ఎ ఫ్యాన్" (ఒక అభిమాని బయోపిక్) అనే కొత్త కాన్సెప్ట్‌తో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇక ఈ సినిమా ఔట్‌పుట్‌పై హీరో రామ్, నిర్మాతలు ఎంత నమ్మకంతో ఉన్నారంటే, ముందుగా ప్రకటించిన నవంబర్ 28కి బదులుగా, ఒక రోజు ముందే.. అంటే నవంబర్ 27నే సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే రామ్ ఫైనల్ కాపీ చూసుకున్నాడట. ఎక్కడ బోర్ కొట్టకుండా పర్ఫెక్ట్ టైమింగ్ లో సినిమా కొనసాగుతుందట. ఇక ఈసారి హిట్టు గ్యారెంటీ అనే నమ్మకంతో రామ్ ఉన్నట్లు ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. కాన్ఫిడెంట్ వచ్చాకనే అనుకున్న డేట్ కంటే ముందుగానే సినిమాను రిలీజ్ చేయాలని డిసైడ్ అయ్యారట. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! ఈ నమ్మకానికి తగ్గట్టే, వివేక్ మెర్విన్ అందించిన పాటలు కూడా ఇప్పటికే చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి. రామ్, మైత్రీ సంస్థల ఇంతటి నమ్మకానికి అసలు కారణం దర్శకుడు మహేష్ బాబు పి అని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. ఆయన రాసుకున్న ఈ అభిమాని బయోపిక్ కథ, భారతీయ సినిమాలో మునుపెన్నడూ చూడని విధంగా చాలా కొత్తగా ఉందట. దర్శకుడు మహేష్ బాబు ఈ యూనిక్ పాయింట్‌ను అద్భుతంగా డీల్ చేశారని, అందుకే రామ్ ఈ ప్రాజెక్ట్‌ను అంతగా నమ్మాడని తెలుస్తోంది. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? ఈ సినిమా కేవలం రామ్ ఇమేజ్‌పైనే కాకుండా, కథనంపై బలంగా ఆధారపడి ఉంటుందని సమాచారం. "ప్రేక్షకులు ఈ సినిమాలో తమను తాము చూసుకుంటారు" అని మైత్రీ మూవీ మేకర్స్ చెబుతుండటం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ వినూత్న కథకు కన్నడ స్టార్ ఉపేంద్ర లాంటి పవర్‌ఫుల్ యాక్టర్ కీలక పాత్రలో నటించడం సినిమా స్థాయిని మరో మెట్టు ఎక్కించింది. సాంకేతికంగా కూడా ఈ సినిమాకు టాప్ టీమ్ పనిచేసింది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ దీనికి ఎడిటర్‌గా పనిచేస్తుండగా, సిద్ధార్థ నూని సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఇప్పటికే పాటలతో హైప్ తెచ్చిన టీమ్, నవంబర్ 18న కర్నూలులో భారీ ఎత్తున పబ్లిక్ ఈవెంట్ నిర్వహించి ట్రైలర్‌ను లాంచ్ చేయడానికి సిద్ధమవుతోంది. ఏదేమైనా సరికొత్త కాన్సెప్ట్ లో నెవ్వర్ బిఫోర్ అనే కాంబినేషన్ లో వస్తున్న ఆంధ్రా కింగ్ తాలుకా మంచి హైప్ క్రియేట్ చేసుకుంటోంది. ఇక నవంబర్ 27న రాబోతున్న ఈ సినిమా, ప్రేక్షకులకు ఎలాంటి కొత్త అనుభూతిని ఇస్తుందో చూడాలి.



# వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా!

మాస్ ఇమేజ్ ఉన్న రవితేజ భర్తమహాశయులు లాంటి కాన్సెప్ట్ లో నటిస్తుండటంతో? కథలో రాజా పాత్ర ఎలా ఉంటుంది? అన్నది అందరిలోనూ ఓ సస్పెన్స్. ఈ కథను డీల్ చేస్తోన్న కిషోర్ తిరుమల సెన్సిబుల్ డైరెక్టర్. ఎలాంటి పాయింట్ అయినా సున్నితంగా అందంగా చెప్పడం అతడి ప్రత్యేకత. డిజాస్టర్ అనే సినిమా ఇంత వరకూ అతడి ఖాతాలో లేదు. భర్త మహాశయులు అనే టైటిల్ ని బట్టే ఇదో ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అని తెలుస్తోంది. కానీ అందులో కిషోర్ మార్క్ తప్పని సరి అనడంలో ఎలాంటి సందేహం లేదు. దీంతో ఈ సినిమా రవితేజ మాస్ యాంగిల్ కి కాస్త దూరం జరిగి పని చేస్తున్నాడా? అన్న సందేహం అందరిలో ఉంది. ప్రభాస్ కొత్త లుక్స్.. దేనికోసం? వరుస ప్లాప్ ల పరంపరలో భర్తమహాశయులు ఉపశమనం ఇస్తుందనే అంచనాలు ఉన్నాయి. రిలీజ్ కు ముందు దీన్ని ఓ పాజిటివ్ సైన్ గాచెప్పొచ్చు. ఇదే పరంపరలో మరో క్లాసిక్ డైరెక్టర్ రవితేజకు జత అయ్యాడు. అతడే శివ నిర్వాణ. ఇద్దరి కాంబినేషన్ లో ఓ క్రైమ్ థ్రిల్లర్ తెరకెక్కుతుందంటూ ప్రచారం మొదలైంది. క్రైమ్ థ్రిల్లర్ అంటే రవితేజకు కొత్తేం కాదు. ఇప్పటికే ఈ జానర్ లో చాలా సినిమాలు చేసాడు. కానీ శివ నిర్వాణకు మాత్రం కొత్త ప్రయత్నమనే చెప్పాలి. హనీ రోజ్ 'రాహేలు' ట్రైలర్.. చీకట్లో ఎరుపెక్కిన కళ్ళు వెతకాలి..! ఇంత వరకూ శివ కేవలం క్లాసిక్ లవ్ స్టోరీలు మాత్రమే డీల్ చేసాడు. తన ప్రేమ కథని తెలివిగా ఎమోషన్ తో ప్రేక్షకులకు కనెక్ట్ చేసాడు. ఖుషీ సహా అదే ప్యాట్రన్ లో సాగినా డివైడ్ టాక్ తో బయట పడింది. నానితో టక్ జగదీష్ అంటూ యక్షన్ డ్రామా ప్రయత్నించాడు కానీ ఫలించలేదు. ఈ జానర్ శికు పూర్తిగా కొత్త. మరి క్రైమ్ థ్రిల్లర్లలో ఆరితేరిన రవితేజను శివ ఎంత కొత్తగా చూపిస్తాడు? అన్నది ఇప్పుడు ఆసక్తికరం. క్రైమ్ థ్రిల్లర్ జానర్లు ఆడియన్స్ కొత్తేం కాదు. సస్పెన్స్ థ్రిల్లర్స్, ఇన్విస్టిగేషన్ థ్రిల్లర్ చిత్రాలకు ఈ మధ్య కాలంలో ట్రెండింగ్ సబ్జెక్ట్ లుగా మారాయి. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? వాస్తవ సంఘటనల స్పూర్తితో కథలు అల్లి ఇంట్రెస్టింగ్ స్క్రీన్ ప్లేతో ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేస్తున్నారు.క్రైమ్ జానర్లో ప్రేక్షకులకు వీలైనంత కొత్త అనుభూతిని పంచడం కోసం రైటర్స్ కం మేకర్స్ ఎంతో గ్రౌండ్ వర్క్ చేస్తున్నారు. మరి రవితేజ కోసం శివ రాసిన క్రైమ్ థ్రిల్లర్ ఎంత కొత్తగా ఉంటుంది? క్రైమ్ కథల్లో శివ ఎంత ఇన్నో వేటివ్ గా ఉన్నాడు? అన్నది చూడాలి. అలాగే క్రైమ్ థ్రిల్లర్ అంటే రవితేజ మార్క్ యాక్షన్ ఎలివేషన్ ఎలాగూ ఉంటుంది. కిషోర్ ఫ్లేవర్ నుంచి బయటకు రాగేనే రాజా వెంటనే మళ్లీ ఓల్డ్ గెటప్ లోకి ఎక్కిపోతాడు.



# సంచలన వెబ్ సిరీస్ లో తమన్నా-కాజల్!

**కానీ రిలీజ్ అయిన తర్వాత ఫలితం అన్నింటిని పటా పంచల్ చేసింది. తన కళా ఖండంతో ప్రేక్షకుల్ని ఓ సరికొత్త ప్రపంచంలో విహరించేలా చేసాడు సంజయ్.**

మనీషా కోయిరాలా, సోనాక్షి సిన్హా, అతిది రావు హైదరీ, రిచా చద్దా, షర్మిన్ సెగల్ ఇలా బాలీవుడ్ భామలందర్నీ ఒకే ప్రేమ్ లో హీరామండి: ది డైమండ్ బజార్ లో సంజయ్ లీలా భన్సాలీ ఎంత అందంగా..అద్భుతంగా ఆవిష్కరిం చాడో చెప్పాల్సిన పనిలేదు. తొలి భాగం సీజన్ లో ఒక్కో పాత్ర ఒక్కో ఆణిముత్యంలా హైలైట్ అయింది. అందాల తారలంతా ఆ కథలో మహారాణుల్లా అలరించారు. ఓ పాత కథని సంజయ్ చెప్పడంతో ఇప్పటి జనరేషన్ కి కనెక్ట్ అవుతుందా? లేదా? అని రిలీజ్ కు ముందు ఎన్నో సందేహాలు వ్యక్తమయ్యాయి. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! సీక్వెల్ సన్నాహాల్లో సంజయ్ లీలా భన్సాలీ: కానీ రిలీజ్ అయిన తర్వాత ఫలితం అన్నింటిని పటా పంచల్ చేసింది. తన కళా ఖండంతో ప్రేక్షకుల్ని ఓ సరికొత్త ప్రపంచంలో విహరించేలా చేసాడు సంజయ్. తాజాగా ఇప్పుడీ సిరీస్ కు సీక్వెల్ కూడా ముస్తాబవుతుంది. మరికొన్ని రోజుల్లో సీక్వెల్ పట్టాలెక్కుతుందని రచయితల్లో ఒకరైన విభుపూరి తెలిపారు. ప్రస్తుతం సీక్వెల్ స్క్రిప్ట్ దశలో ఉంది. త్వరలోనే షూటింగ్ కి సంబంధించిన వివరాలు తెలియజేస్తాం అన్నారు. సీక్వెల్ లో యధావిధిగా పాత పాత్రలు కొనసాగుతాయి. అయితే వాటితో పాటు, మరికొన్ని కొత్త పాత్రలు యాడ్ కానున్నాయి. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? సౌత్ మార్కెట్ కోసమా? ఈ నేపథ్యంలో రెండు పాత్రలకు సౌత్ లో ఎంతో ఫేమస్ అయిన మిల్కీబ్యూటీ తమన్నా, చందమామ కాజల్ అగర్వాల్ ను కూడా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఆ రెండు పాత్రలు కూడా తొలి భాగం పాత్రలకు ధీటుగా మలుస్తారనే ప్రచారం జరుగుతోంది. ప్రత్యేకించి వీరిదర్నీ ఎంపిక చేసుకోవడానికి ఓ కారణం కూడా వినిపిస్తోంది. సౌత్ లో మరింతగా హీరామండి కనెక్ట్ అవ్వాలంటే కాజల్, తమన్నా లాంటి వారి సహకారం అవసరమని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మార్కెట్ పరంగా ఇద్దరు సీక్వెల్ కు ప్లస్ అవుతారు. రష్మిక 'ది గర్ల్‌ఫ్రెండ్' మేనియా.. పెరుగుతున్న వసూళ్లు! ఆ భామలకు తగ్గ నటీమణులే: ఇద్దర్నీ కూడా ఆ పాత్రలకు పర్ఫెక్ట్ ఛాయిస్ గానూ సంజయ్ భావిస్తున్నాడుట. ఇప్పటికే సౌత్ లో తమన్నా, కాజల్ అగర్వాల్ నటులుగా ఎగ్జిట్ అయ్యారు. అప్పుడప్పుడు అవకాశాలు వస్తే నటించడం తప్ప! మునుపటిలా ప్రయాణం చేయడం లేదు. ఇలాంటి తరుణంలో హీరామండి లాంటి సిరీస్ లో ఛాన్స్ అంటే గొప్ప అవకాశంగానే భావించొచ్చు. ఇలాంటి సిరీస్ లు వాళ్ల కెరీర్ కు ఎంతో దోహదం చేస్తాయి. హీరోయిన్లగా, ఐటం భామలగా కోలీవుడ్ సహా టాలీవుడ్ లోనూ సత్తా చాటారు. కాజల్ వయసు ఇప్పటికే 40 దాటగా, తమన్నా 35 క్రాస్ చేసింది. హీరామండి లో ఇప్పటికే భాగమైన వారి వయసు కూడా 35 నుంచి 40 ఏళ్లు పైబడిన వారే. వారందరికీ తమన్నా, కాజల్ సరితూగే నటులే.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com